


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...


తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 333 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ గురువారం 1 ఆగస్టు 2024 పేజీలు : 12 వెల : 2/-

# తప్పెవరిది ?




జగన్ మాయ చేశారా?

ప్రజలు తిరిగి చేసి చూపించారా?

ఎన్నికల్లో జరిగింది ఇదే!

గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రభుత్వం అంటే జగన్. జగన్ అంటేనే ప్రభుత్వం అన్న మాదిరిగా పరిస్థితి తయారయ్యింది. ప్రత్యేక పరిస్థితుల్లో పార్టీని స్థాపించారు జగన్. అనుభవం లేకపోయినా.. కేవలం సెంటిమెంట్ అస్త్రంతోనే పార్టీని నడపగలిగారు. తొలుత ప్రతిపక్షంలో కూర్చున్నారు. తరువాత అధికారంలోకి వచ్చారు. కానీ ప్రజలు తనను చూసి అధికారం ఇచ్చారని.. మిగతా వారంతా నిమిత్తమాత్రులని.. తాను ఏం చేసినా చెల్లుబాటు అవుతుందని భావించారు. వాస్తవానికిప్రభుత్వం అంటే నమ్మకం,పాలకుడు అంటే భరోసా. పాలకులు మారుతారు కానీ ప్రభుత్వాలు మారవు. అందుకే ప్రభుత్వ విధానాలను ప్రజలు గౌరవిస్తారు.

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** పాలకులే మారుతారు కానీ.. ప్రభుత్వపరంగా తమకు దక్కే హక్కులు ఎక్కడికి పోవు అన్నది ప్రజల అభిమతం.అభిప్రాయం కూడా.కానీ జగన్ అలా భావించలేదు.తానే శాశ్వతమని అనుకున్నారు. ప్రజల గుండెల్లో అభిమానం కాకుండా **మిగతా 2లో..**



## యూపీలో హైటెన్షన్

### కన్వర్ యాత్రలో కల్లోలం!

**లక్నో :** యూపీలో పరమ పవిత్రంగా నిర్వహించే కన్వర్ యాత్ర వ్యవహారం.. ఆది నుంచి వివాదంగా మారిన విషయం తెలిసిందే. కన్వర్ యాత్ర అంటే.. ఎక్కడెక్కడి నుంచో శివ భక్తులు గంగా నదికి వచ్చి కావిళ్లతో గంగా జలాలను తీసుకువెళ్లి.. వారి వారి స్వస్థలాల్లోని శివాలయాల్లో **మిగతా 2లో..**

## హోదా గందరగోళం



**అమరావతి/హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో, తెలంగాణలో ఒకేసారి అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. రెండుచోట్లా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాలు బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నాయి. తెలంగాణతో పోలిస్తే ఏపీ పరిస్థితి కాస్త భిన్నం. అక్కడ చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడి నెలన్నరే అవుతోంది. అంతకుముందు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను వైఎస్ జగన్ **మిగతా 2లో..**

### వలంటీర్లకు ఓకే కానీ..

## కండిషన్లు




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో ఎన్నికలకు ముందు తీవ్ర రచ్చకు దారి తీసిన వలంటీర్ల వ్యవహారం.. తర్వాతకూడా కొన సాగుతోంది. వలంటీర్లు వైసీపీకి అనుబంధంగా పనిచేస్తున్నారని వీరిని ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని చంద్రబాబు అనేక ఆరో పణలు చేశారు. ఈ క్రమంలో సిటిజన్స్ ఫర్ డెమొ క్రటిక్ అనే సంస్థ తరఫున ఎన్ని కల సంఘానికి ఫిర్యాదులు వెళ్లి.. ఎన్నిక లసమయంలో వారు విధులకు దూరంగా ఉన్నారు. ఇప్పటికీ వారిని విధుల్లోకి తీసుకోలేదు. అయితే.. ఎన్నికల సమయంలో **మిగతా 2లో..**

## కేంద్ర బడ్జెట్‌తో ఏపీకి రూ 50 వేల కోట్ల లబ్ది

4

## పోలవరం విషయంలో కేంద్రం క్లారిటీ !



**అమరావతి, విశ్వంవాయిస్ :** ఏపీకి జీవనాడి గా ఉన్న పోలవరం ప్రాజెక్టు విషయంలో కేంద్రం క్లారిటీగా ఉందా అంటే జవాబు అవును అనే వస్తోంది. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత మీడియాతో మాట్లాడిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పోలవరం **మిగతా 2లో..**

## కూటమిని ఇరకాటంలో పెట్టిన జీవీఎల్



**అమరావతి, విశ్వంవాయిస్ :** బీజేపీలో ఎంతో మంది నేతలు ఉన్నారు. పార్టీలో మొదటి నుంచి ఉన్న వారు అలాగే పార్టీలో కొత్తగా చేరిన వారు. ఇక టీడీపీ పట్ల సానుభూతిగా ఉన్నవారు, వైసీపీ పట్ల సింపతీ చూపించేవారు ఇలా ఏపీ బీజేపీలో వర్గాలు ఉన్నాయని అంతా ప్రచారం **మిగతా 2లో..**

## కొత్త అధ్యక్షుడు వస్తాడా ? రాడా ?




**హైదరాబాద్, విశ్వంవాయిస్ :** తెలంగాణ బీజేపీ పార్టీకి కొత్త అధ్యక్షుడు వస్తాడని ఆ పార్టీ శ్రేణులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నా కళ్లు కాయలు కాయడం తప్ప ఇప్పట్లో బీజేపీ అధిష్టానం కొత్త అధ్యక్షుడిని నియమించే పరిస్థితులు కనిపించడం లేదు. ఒకవైపు కేంద్ర మంత్రిగా, మరో వైపు **మిగతా 2లో..**

# పుట్టగొడుగులా అక్రమ నిర్మాణాలు

ఒంగోలు నగరపాలక మున్సిపల్ కార్పొరేషన్ సంస్థలో

ఇష్ట రాజ్యాంగా నిర్మిస్తున్న నిర్మాణాలు అనుమతులవి ?

ఇస్తాను సారంగా వివరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు

అక్రమ నిర్మాణాలు కూల్చి వెతక ముహూర్తం ఎప్పుడో ..?



**ఒంగోలు, విశ్వంవాయిస్ న్యూస్ :** ఒంగోలు నగర పాలక కార్పొరేషన్ కార్యాలయంలో అవినీతి మూడు పూలు ఆరు కాయలుగా విరిజిల్లుతున్నది. పట్టణ ప్రణాళిక విభాగంలో పనిచేయుచున్న ఓ చిరుద్యోగి నెల్లూరు జిల్లా నుండి బదిలీపై ఒంగోలు నగరపాలక కార్పొరేషన్‌లో చేరి అక్రమాలకు తెర లేపాడు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసు కొచ్చిన చట్టం అవినీతి అక్రమాలు జరగకూడదని ప్రభుత్వ పెద్దల ఆలోచన. చట్టం పటిష్టం తప్పు చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదుఅని దృడనిశ్చ యంతో నిర్మాణదారులు అవినీతికి అక్రమాలకు నోటీసు ఇవ్వకుండా ఆక్రమణదారులకు నోటీసు ఇచ్చి నిర్మాణాన్ని కూల్చివేయచ్చని అధికారులకు బలమైన సపోర్ట్ ఇచ్చి ఈ విషయాన్ని చట్టాల్లో పొందుపరిచారు. అంటే అధికారులకు ఫుల్ పవర్స్ మరి ఇచ్చినారు. ఈ టౌన్ ప్లానింగ్ అధికారులు తప్పు చేస్తే ఎవరు చర్యలు తీసుకోవాలి ఉన్నతాధి కారు వారు పనిలో వారు బిజీ అయిపోవడంతో కిందిస్థాయి టౌన్ ప్లానింగ్ అధికారులు కోట్లకు పడగెత్తి అవినీతినే వృత్తిగా **మిగతా 2లో..**





### ఏపీలో అక్టోబర్ 1 నాటికి

## నూతన లిక్కర్ పాలసీ

**అమరావతీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త లిక్కర్ పాలసీ అమలు కోసం అధికారులు ప్రాథమికంగా పలు ప్రతి పాదలను సిద్ధం చేశారు. ఇవాళ సీఎం చంద్రబాబు ఎక్సైజ్ శాఖపై నిర్వహించనున్న సమీక్షలో కొత్త లిక్కర్ పాలసీ పై చర్చించ నున్నారు. ప్రస్తుత మద్యం విధానం సెప్టెంబర్ నెలాఖరులోగా ముగుస్తుంది. దీంతో అక్టోబర్ 1 నాటికి కొత్త పాలసీని అమల్లోకి తెచ్చేలా అధికారులు సమాయత్తము అవుతున్నారు.

# బండ్ల షాక్‌తో రేవంత్‌రెడ్డి అలర్ట్



### పార్టీ మారొద్దని అర్ధరాత్రి ఎమ్మెల్యేలతో మంతనాలు

**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంలో రేవంత్ రెడ్డి అప్రమత్తమయ్యారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో ఖంగుతిన్న రేవంత్ మిగిలిన ఎమ్మెల్యేలు చేజారకుండా జాగ్రత్త పడ్డారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యేలతో రేవంత్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పార్టీ ఎమ్మెల్యేల డిమాండ్లు, వారి అవసరాలు తీరుస్తామని భరోసా ఇచ్చేందుకు సమావేశమైనట్లు తెలుస్తోంది. గులాబీ పార్టీ ఘర్ వాపసీలో వ్యూహంలో **మిగతా 2లో..**

## వయనాడ్ విలయం.. అదానీ, విక్రమ్ భారీ విరాళాలు



**వయనాడ్ :** వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో దాదాపు 180 మందికి పైగా మృతిచెందిన ఘటన యావత్ దేశాన్ని కలిచి వేస్తోంది. ఈ క్రమంలో బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం పాటు దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు ముందుకు వస్తున్నారు. వయనాడ్ విషాదంపై అదానీ గ్రూప్ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబసభ్యులకు ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఇలాంటి సమయంలో కేరళ ప్రజలకు అదానీ గ్రూప్ అండగా నిలబడుతుందని అన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు రూ.5 కోట్ల విరాళం ప్రకటించారు. అదానీ గ్రూప్‌తో పాటు, ఆర్పీ గ్రూప్ రవి పిళ్లై, లూలు గ్రూప్ ఇంటర్నేషనల్ ఛైర్మన్ ఎం.ఎ.యూసఫ్ అలీ, కల్యాణ్ జువెలర్స్ ఛైర్మన్ ఎండీ టి.ఎస్.కల్యాణరామన్‌లు **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## యూపీలో హైటెన్షన్

అభిషేకం చేస్తారు. ఆలయాలను ఈ నీళ్లతోనే శుద్ధి చేస్తారు. దీనికి ఉత్తరాదిలో ప్రత్యేక స్థానం ఉంది. అయితే.. ఈ సారి ఆది నుంచి వివాదం అయింది. కన్వర్ యాత్ర జరిగే దారుల్లో హోటళ్ల యజమానులు వారి పేర్లు, కులం, మతాలను బోర్డులపై రాయాలని యూపీ సర్కారు ఆదేశించింది. దీనిపై పెను వివాదం చోటు చేసుకుంది. అనంతరం సుప్రీంకోర్టు జోక్యంచేసుకున్ని వెజ్జా-నాన్ వెజ్జా అనేది రాస్తే సరిపోతుందని పేర్కొంది. ఈ వ్యవహారంపైసుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా.. కవ్వింపు చర్యలు మాత్రం ఆగడం లేదు. కన్వర్ యాత్ర సోమవారం మొదలైంది. ఈ క్రమంలో హరిద్వార్ సహా పలు ప్రాంతాల నుంచి కావిళ్లు మోసుకుని యువకులు.. మహిళలు.. గంగా నదికి(కాశీ గంగ)కు వస్తున్నారు. ఈ క్రమంలో ఓ మతానికి చెందిన కొందరు యువకులు రాంగ్ రూట్‌లో కారులో వచ్చి.. కావిళ్లను ఢీ కొట్టారు. దీంతో కన్వర్ యాత్రికులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. కట్టలు తెగే కోపంతో కారులో వచ్చిన వారిపై దాడికి పాల్పడ్డారు. కావిళ్లకు ఉన్న కర్రలను తీసుకుని.. కారును ధ్వంసం చేశారు. అంతేకాదు.. కారులో ఉన్న నలుగురు యువకులను కూడా బయటకు లాగి కొట్టే ప్రయత్నం చేశారు.

## హోదా గందరగోళం

ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. తెలంగాణలో మాత్రం ఓటాన్ అకౌంట్ ను రేవంత్ రెడ్డి ప్రభుత్వమే తీసుకొచ్చింది. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఈ పరిస్థితి తలెత్తింది. అయితే, రెండు అసెంబ్లీల్లోనూ ఓ కామన్ పాయింట్ ఉంది. అక్కడా ఇక్కడా 'విపక్షం' ఏపీ ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి 164 సీట్లు సాధించడంతో.. వైసీపీకి విపక్ష హోదాకు తగిన సంఖ్యలో సీట్లు సాధించే అవకాశం లేకపోయింది. అలిఖిత సంప్రదాయం ప్రకారం లోక్ సభ, శాసనసభల్లో ప్రతిపక్ష హోదా రావాలంటే ఆయా సభల్లోని మొత్తం సీట్ల సంఖ్యలో 10 శాతంపైగా సీట్లు సాధించాలి. ఈ లెక్కన ఏపీలో ప్రతిపక్ష హోదాకు 18 సీట్లు రావాలి. జగన్ పార్టీకి 11 మాత్రమే దక్కాయి. వాస్తవానికి ఇన్ని శాతం సీట్లు ఉంటేనే ప్రతిపక్ష హోదా కేటాయింపు అనేది లేకున్నా.. గతంలో నంచి వస్తున్న సంప్రదాయాన్ని దీనికి అన్వయిస్తూ వస్తున్నారు. వైసీపీ మాత్రం సాంకేతికంగా సభలో ప్రతిపక్షం తామే కాబట్టి తమకే ప్రతిపక్ష హోదా కావాలంటోంది. ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ ఇదే డిమాండ్ ను ప్రస్తావిస్తున్నారు. బడ్జెట్ సమావేశాల తొలి రోజునే.. రాష్ట్రంలో తమ పార్టీ వారిపై దాడులు జరుగుతున్నాయంటూ ఆయన ఢిల్లీలో ధర్నా చేశారు. విపక్ష హోదా లేకుంటే సభలో తమ గళం వినిపించే అవకాశం రాదంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ వచ్చి వెళ్లారు.. తెలంగాణ అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కినప్పటికీ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం అసెంబ్లీ సమావేశాలకు రావడం లేదు. డిసెంబరు, ఫిబ్రవరిలో జరిగిన సమావేశాలకు గైర్హాజరైన ఆయన తాజాగా బడ్జెట్ సమావేశాలం తొలి రోజున తొలిసారిగా సభకు వచ్చారు. కాసేపు సభలో ఉండి వెళ్లిపోయారు. ఎన్నడూ లేనివిధంగా మీడియా పాయింట్ లో మాట్లాడారు. ఆ తర్వాత నుంచి సభ వైపే చూడలేదు. దీనిపై అధికార కాంగ్రెస్ నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నా కేసీఆర్ లెక్క చేయడం లేదు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తెలంగాణలో 39 స్థానాలు గెలుచుకుంది. తెలంగాణ అసెంబ్లీ సీట్ల సంఖ్య ప్రకారం చూస్తే ప్రతిపక్ష హోదాకు 12 సీట్లు కావాలి. దీనికి రెట్టింపు సంఖ్యలో స్థానాల్లో విజయం సాధించినప్పటికీ, ప్రతిపక్ష నేత హోదా పొందేందుకు అవకాశం ఉన్నప్పటికీ కేసీఆర్ మాత్రం అసెంబ్లీకి డుమ్మా కొడుతున్నారు.

## తప్పెవరిది ?

తననుగుడి కట్టుకొని పూజించాలని భావించారు. అందుకే పట్టాదారు పాస్ పుస్తకాలపై తన ఫోటో వేసుకున్నారు. సర్వే రాళ్లపై తన చిత్రాన్ని గీయించుకున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చేసి ప్రజలను తన చెప్పు చేతల్లో ఉంచుకోవాలని భావించారు. అలా భావించినందుకే ప్రజలు సహించుకోలేకపోయారు. 151 స్థానాలను..11 స్థానాలకు దించేశారు.కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. గౌరవం దక్కేలా ప్రజాతీర్పు లభించలేదు.ప్రతిపక్ష హోదా అడుక్కునే స్థాయికి జగన్ ను దిగజార్చింది ప్రజలే.కానీ అలా చేసింది మాత్రం ముమ్మాటికి జగనే.ఇందులో ప్రజల తప్పు పట్టలేము.

**అంతా రంగుల ప్రపంచం :** ఓ ప్రభుత్వం, ముఖ్యమంత్రి బాగా పనిచేసే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలి. కానీ జగన్ అలా అనుకోలేదు. సంక్షేమ పథకాలు ఇచ్చాం కనుక.. తాము ఏది చెప్పినా ప్రజలు వింటారు కనుక.. ఊరు వాడా రంగులతో నింపేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, బడులు, గూడులు, చివరకు స్మశాన వాటిక లకు సైతం పార్టీ రంగులు వేసేశారు. వీటన్నింటినీ ప్రజలు గమనించారు. ఈ రంగుల మాటున దుబారా ఖర్చులను గుర్తించారు. అందుకే ఓటు అనే ఆయుధంతో వాత పెట్టారు. జగన్ ను కోలుకోలేని దెబ్బతీశారు. తన తప్పిదాలను గుర్తు చేసేలా వ్యవహరించారు.

**ఇలా ప్రజల్లో ఉండాలనుకున్నారు :** రాష్ట్రవ్యాప్తంగా భూముల రీసర్వే ప్రక్రియ చేపట్టారు జగన్. భూ సమస్యల పరిష్కారానికి ఇదో చక్కటి కార్యక్రమంగా అభివర్ణించారు. కానీ కేవలం సర్వే రాళ్లకే 700 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఆ రాళ్లపై సైతం తన చిత్రాన్ని, పేరును లిఖించుకున్నారు. అదే సొమ్ముతో రైతులకు ప్రయోజన కారిగా ఈ కార్యక్రమం చేపట్టి ఉన్నా.. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయేవారు. కానీ అక్కడ తాను ఒక్కడిని కాదని.. ప్రభుత్వం అంటేతాను ఒక్కడినే మాత్రమేనని జగన్ భావించారు.అందుకే తన పేరు ఉండాలని పరితపించారు.

**వారి సలహాలు స్వీకరించలేదే :** వందలాదిమంది సలహాదారులను నియమించుకున్నారు. కానీ ఏ ఒక్కరి సలహాలను స్వీకరించే స్థితిలో లేకుండా పోయారు. ఆ పదవులు అనేవి వారికి కొలువులే తప్ప.. తనకు సలహాలు ఇచ్చేవారు ఎవరంటూకొట్టి పారేశారు. ప్రజలతోనే తనకు పని అని.. ప్రజలు నా మాట వింటారని భ్రమించారు. సంక్షేమ పథకాలతో తాను ఆరాధ్య దైవం అయ్యానని అంచనా వేశారు. కానీ ఆ అంచనాలు తప్పాయి. మూల్యం చెల్లించుకునేలా చేశాయి. ప్రజలను హిప్నటైజ్ చేయాలని జగన్ చూశారు. కానీ జగన్ ను డైవర్ట్ చేసి .. తిరిగి ప్రజలు హిప్నటైజ్ చేశారు. ఓటుతో బుద్ధి చెప్పారు.

## కండిషన్లు

మాత్రం.. వలంటీర్లను కూడా వచ్చే ప్రభుత్వంలో తీసుకుంటామని చంద్రబాబు చెప్పారు. అప్పటి వరకు వైసీపీ ఇస్తున్న రూ.5000 స్థానంలో తాము రూ.10000 ఇస్తుమని కూడా చెప్పారు. అయితే.. ఎన్నికల ఫలితాలు వచ్చే సి రెండు మాసాలు అయిపోతున్నా.. ఇప్పటి వరకు వలంటీర్ల వ్యవహారం ఒక కొలిక్కి రాలేదు. దీనిపై వలంటీర్లు.. ప్రజాదర్బార్‌లలో ప్రశ్నలు సంధిస్తున్నారు. కలెక్టర్ల కార్యాలయాల్లో విన్నపాలు కూడా చేస్తున్నారు. ఇప్పుడు తాజాగా చంద్రబాబు ఈ సమస్యపై స్పందించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నట్టు ఆయన అధికారులకు తెలిపారు. అయితే.. వలంటీర్ల సేవలను ఇక నుంచి వారి విద్యను ఆధారంగా.. వారికి ఉన్న స్కిల్స్ ఆధారంగా వినియోగించుకునేందుకు సిద్ధమని చెప్పారు. అదేవిధంగా వలంటీర్ల కెపాసిటీ పెంచేలా వారికి స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ ఇవ్వాలని భావిస్తున్నట్టు తెలిపారు. వలంటీర్ల విద్యార్హత, వయసు ఆధారంగా శిక్షణకు ఎంపిక చేయనున్నట్టు తెలుస్తోంది. వాటి ప్రకారమే వలంటీర్ల సేవలు ఉంటాయని.. గతంలో మాదిరిగా.. కాకుండా వారి స్కిల్స్‌ను వినియోగించు కునేందుకు ప్రయత్నిస్తున్నట్టు చంద్రబాబు వివరించారు. ఈ వ్యవహారంపై త్వరలో నిర్వహించే మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. వలంటీర్ల లెక్క ఇదీ.. ం వలంటీర్లలో పీజీ చేసిన వారు 5 శాతం ఉన్నారు. డిగ్రీ చేసిన వారు 32 శాతం ఉన్నారు. 20 -25 మధ్య వయసు ఉన్నవారు 25 శాతం మంది ఉన్నారు. 25-30 మధ్య వయసు ఉన్నవారు 34 శాతం మంది ఉన్నారు. 31-35 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారు 28 శాతం మంది ఉన్నారు. ఇవీ కండిషన్లు.. ప్రతి ఒక్కరూ తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలి. ప్రభుత్వం ఇచ్చే శిక్షణకు రావాల్సి ఉంటుంది. ప్రజలకు మరిన్ని సేవలు అందించాలి. పరిమిత సంఖ్యలోనే... పరిమిత కాలం సేవలకు సిద్దం కావాలి.

**మళ్లీ రంగంలోకి చంద్రబాబు :** టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత.. ఒకే ఒక్కసారి ప్రజల మధ్యకు వచ్చారు. అది జూలై 1న. అప్పట్లో పెంచిన పింఛన్లను ప్రజలకు పంపిణీ చేసేందుకు ఆయన బయటకు వచ్చారు. గుంటూరు జిల్లా అమరావతిలోని నిరుపేద కుటుంబానికి స్వయంగా వెళ్లి పింఛను ఇచ్చారు. అనంతరం.. అక్కడే టీ తాగారు. వారితో ముచ్చడించారు. ఇక, ఆ తర్వాత ఢిల్లీ పర్యటనలు.. మంత్రి వర్గ సమావేశాలు, అసెంబ్లీలో శ్వేతపత్రాలతో సరిపెట్టారు. మళ్లీ ఇప్పుడు రెండోసారి చంద్రబాబు ప్రజల మధ్యకు రానున్నారు. అదికూడా.. ఆగస్టు 1 గురువారమే కావడం గమనార్హం. అనంతపురంలో పర్యటించనున్న చంద్రబాబు ఇక్కడి ఓ గ్రామంలో పించన్లను పంపిణీ చేయనున్నారు.గతంలో పెరిగిన పింఛనుతోపాటు.. బకాయి మూడు మాసాలకు సంబంధించి రూ.7000 చొప్పున పంపిణీ చేశారు. కానీ, ఈ సారి మాత్రం రూ.4000 చొప్పున వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఇవ్వనున్నారు. దీనికి రాష్ట్ర వ్యాప్తంగా కూడా మంత్రులు తరలి రావాలని.. ఎవరి నియోజకవర్గంలో వారు పింఛన్లను పండుగ వాతావరణంలో పంపిణీ చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. దీనికి అందరూ రెడీ అయ్యారు.

## పోలవరం విషయంలో కేంద్రం క్లారిటీ !

జాతీయ ప్రాజెక్ట్ అని చెబుతూ దానిని పూర్తి చేస్తామని అన్నారు. అయితే పోలవరానికి ఎంత బడ్జెట్ లో కేటాయించారో మాత్రం వెల్లడించలేదు. ఇదిలా ఉంటే తాజా పార్లమెంట్ లో కేంద్ర మంత్రి నిత్యానందన్ రాయ్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ మొదటి దశ పనులకు సవరించిన అంచనాలుగా 31 వేల 625 కోట్ల రూపాయలు అని చెప్పారు.దీనిని ఆమోదించామని అన్నారు. అంతే కాదు ఏపీ విభజన చట్టంలోని అనేక హామీలను వివిధ దశల్లో నెరవేరుస్తున్నామని కూడా కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అయితే గత పదేళ్ళలో పోలవరం ప్రాజెక్ట్ కి కేంద్రం ఇచ్చినది పదిహేను వేల కోట్ల రూపాయలు అని ఒక ఒక్క ఉంది. ఇపుడు తొలి దశ అని చెబుతున్నారు. దానికి 31 వేల రూపాయలు సవరించిన అంచనా అంటున్నారు. ఈ లెక్కన చూస్తే మరో పదహారు వేల కోట్ల రూపాయలు కేంద్రం నుంచి రావాల్సి ఉంటుంది. అదే సమయంలో తొలి దశ అని అంటున్నారు. ఈ తొలిదశలో పోలవరం నిర్మాణం ఎంత మేరకు సాగుతుంది. నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీ ఏ విధంగా ఇస్తారు అన్నది చూడాలని ఉంది. పోలవరం ప్రాజెక్ట్ లో ఒక లెవెల్ వరకూ నీరు నింపి ఆ పరిధిలోకి వచ్చే గ్రామాలను తరలించి పునరావాసం ఇవ్వడం తొలి దశ అని ప్రచారం లో ఉంది. ఆ తరువాత ఎత్తుని పెంచి ఆ పరిధిలోకి వచ్చే గ్రామాలకు మలి దశలో పునరావాసం కల్పించి ఆదుకోవడం అన్నది ఉంది. ఇదిలా ఉంటే పోలవరం ప్రాజెక్టు విషయంలో ఇటీవల సమీక్ష చేసిన టీడీపీ కూటమి ప్రభుత్వం అంచనా వ్యయం భారీగా పెరుగుతుందని పేర్కొంది. అది డెబ్భై నుంచి ఎనభై వేల కోట్లకు కూడా పెరగవచ్చు అని కూడా అభిప్రాయపడింది. ఇటీవలే చంద్రబాబు పోలవరం మొత్తం పూర్తి చేస్తామని దానికి తొలి దశ మలిదశ అని ఎక్కడా ఉండదని స్పష్టం చేశారు.

## కూటమిని ఇరకాటంలో పెట్టిన జీవీఎల్

చేస్తూంటారు. దానికి సంకేతాలుగా ఆయా నాయకులు చేసే వ్యాఖ్యలు కూడా జనాలను ఆలోచింప చేస్తూంటాయి. ఇదిలా ఉంటే 2014 నుంచి 2019 మధ్యలో ఏపీలో టీడీపీ ప్రభుత్వ పాలన సాగింది. ఆ పాలనలో నాలుగేళ్ల పాటు బీజేపీ కూడా భాగస్వామ్యంగా ఉంది. అయితే ఆనాడు కూడా బీజేపీలో కొందరు అధికార టీడీపీని ఇరకాటంలో పెట్టేలా కామెంట్స్ చేస్తూ వచ్చేవారు. దాంతో అప్పటి ప్రతిపక్ష వైసీపీకి అది పొలిటికల్ అడ్వాంటేజ్ గా మారేది. ఇక ఇపుడు చూస్తే ఏపీలో మరోసారి టీడీపీ బీజేపీ జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. గట్టిగా రెండు నెలలు కూడా కాలేదు. ఇంతలో కూటమి ప్రభుత్వానికి మిత్రులే ఇబ్బంది పెట్టే కార్యక్రమం మొదలెట్టారా అన్న చర్చ సాగుతోంది. కారణం ఏమిటి అంటే తాజాగా విశాఖలో ప్రెస్ మీట్ పెట్టిన బీజేపీ మాజీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు కొన్ని కీలక కామెంట్స్ చేశారు. అవేంటి అంటే అమరావతి రాజధానికి కేంద్రం ఇచ్చేది గ్రాంట్ కాదని అప్పు అని కుండబద్ధలు కొట్టారు. అలా ఇచ్చే పదిహేను వేల కోట్ల రూపాయలను దీర్ఘకాలంలో తీర్చడానికి ఏపీ ప్రభుత్వానికి వెసులుబాటు ఉంటుందని మరో మాట అన్నారు. అయితే ఆయన ఇంకోటి కూడా చెప్పారు. ఈ అప్పు కేంద్రం తీర్చాలా లేక రాష్ట్రం తీర్చాల అన్నది ఇంకా క్లారిటీ లేదని. అయితే ఏపీకి ఇచ్చేది అప్పు మాత్రమే అని జీవీఎల్ స్పష్టం చేశారు. సరిగ్గా ఈ పాయింట్ నే పట్టుకుని బడ్జెట్ ప్రవేశపెట్టిన తొలి రోజు నుంచి ఏపీలో వైసీపీ టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ వస్తోంది. ఏపీకి బడ్జెట్ లో టీడీపీ ఏమీ సాధించలేకపోయిందని అప్పులు మాత్రమే కేంద్రం ఇచ్చిందని వైసీపీ ఒక వైపు గట్టిగా తగులుకుంటోంది. ఇక్కడ చిత్రమేంటి అంటే బీజేపీకి చెందిన ఎంపీలు దగ్గుబాటి పురంధేశ్వరి, సీఎం రమేష్ అయితే బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజు సాయంత్రమే ఢిల్లీలో ప్రెస్ మీట్ పెట్టి మరీ కేంద్రం అమరావతి రాజధానికి ఇస్తోంది గ్రాంట్ అని గట్టిగా బల్లగుద్ది చెప్పారు. ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు కేంద్రం తెస్తోందని అది ఏపీకి ఏ విధంగానూ సంబంధం లేదని వారు చెప్పారు.

## కొత్త అధ్యక్షుడు వస్తాడా ? రాడా ?

జమ్ముకాశ్మీర్ శాసనసభ ఎన్నికల ఇంఛార్జ్‌గా పనిచేస్తున్న కిషన్ రెడ్డి తెలంగాణలో పార్టీ రోజువారీ కార్యకలాపాల మీద దృష్టి సారించలేకపోతున్నాడు. ఒక వ్యక్తికి ఒక్కటే పదవి అన్న పాలసీ ప్రకారం బీజేపీ అధిష్టానం కేంద్ర మంత్రులుగా ఉన్న వారిని పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుండి తప్పిస్తూ కొత్తవారిని నియమిస్తూ వస్తున్నది. పూర్తి స్థాయి అధ్యక్షుడిని ప్రకటించని చోట ఆయా రాష్ట్రాలకు ఇంచార్జ్ లను నియమించారు. కానీ తెలంగాణ గురించి మాత్రం ఏ విషయం వెల్లడించడం లేదు. పార్టీ అధ్యక్ష పదవి ఖాయం అని ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు, డీకె అరుణ, మాజీ ఎమ్మెల్సీ రాంచంద్ రావు, సీనియర్ నేతలు పేరాల చంద్రశేఖర్, ఆచారి తదితరులు ఆశలు పెట్టుకున్నారు. కేంద్ర మంత్రి పదవి ఇవ్వని నేపథ్యంలో నేడో రేపో ఈటెల రాజేందర్ నియామకం ఖాయం అన్న వార్తలు వెలువడ్డాయి. కానీ స్థానిక సంస్థల ఎన్నికల తర్వాతే కొత్త అధ్యక్షుడు వస్తారని తాజాగా పార్టీలో ప్రచారం జరుగుతుంది. తెలంగాణలో ఎనిమిది ఎమ్మెల్యే, ఎనిమిది ఎంపీ స్థానాలలో గెలిచిన నేపథ్యంలో పార్టీ క్యాడర్ హుషారుగా ఉంది. అయితే రోజువారీ దిశానిర్దేశం లేకపోవడంతో వారిలో నిరుత్సాహం ఆవరిస్తుందని, భవిష్యత్తులో అధికారం ఖాయం అనుకుంటున్న నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లో సత్తా చూయించకపోతే గెలుపు ఎలా సాధ్యమని పార్టీ శ్రేణులు అంటున్నాయి.

## ఆగస్టు నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీకి సర్వం సిద్ధం

### తొలిరోజు నూరు శాతం పింఛన్ల పంపిణీకి అధికారులు కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ వెల్లడి

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆగస్టు 1న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సామాజిక భద్రత కింద జిల్లాలో ఎన్టీఆర్ భరోసా ఆగస్టు నెలలో అవ్వ తాతలకు, దివ్యాంగులకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఇతర పింఛనుదారులకు ఆగస్టు 1న సొమ్ము ఇచ్చేందుకు సర్వం సిద్ధం చేశామన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఆగస్టు నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద 2,77,594 మందికి రూ.116.77 కోట్లు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా గత జూలై నెలలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఎన్టీఆర్ భరోసా పేరుతో 17 రకాల పింఛన్ల పంపిణీ చెపట్టగా జిల్లాలో 99.06 శాతం పంపిణీని సకాలంలో పూర్తి చేసామన్నారు. గత జూలై నెల మాదిరిగానే ఆగస్టు ఒకటవ తేదీన గురువారం ఉదయం 7 గంటల నుంచే సచివాలయం సిబ్బంది పింఛన్ దారులకు తమ ఇంటి వద్దనే సొమ్ము అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇందుకు కిందిస్థాయి సిబ్బందికి స్పష్టమైన సూచనలు తెలియజేసామన్నారు. జిల్లాలో మండలాల వారీగా ఎంతమంది పెన్షన్ దారులు ఉన్నారు, ఎంత సొమ్ము పంపిణీ చేయడం జరుగుతుందో వివరాలు.... గండేపల్లి మండలం 8522 పెన్షన్ లకు గాను 3.63 కోట్లు, గొల్లప్రోలు మండలం 7814 పెన్షన్ లకు గాను 3.31 కోట్లు, గొల్లప్రోలు అర్బన్ 2943 పెన్షన్ లకు గాను 1.24 కోట్లు, జగ్గంపేట మండలం 12208 పెన్షన్ లకు గాను 5. 23 కోట్లు, కాజులూరు మండలం 10137 పెన్షన్ లకు గాను 4.19 కోట్లు, కాకినాడ రూరల్ 18294 పెన్షన్లకు గాను 7.65 కోట్లు, కాకినాడ అర్బన్ 30304 పెన్షన్లకు గాను 12.82 కోట్లు, కరప మండలం 11526 పెన్షన్లకు గాను 4.82 కోట్లు, కిర్లంపూడి మండలం 11340 పెన్షన్లకు గాను 4.83 కోట్లు, కోటనందూరు 7879 పెన్షన్లకు గాను 3.33 కోట్లు, కొత్తపల్లి 12 730 పెన్షన్లకు గాను 5.23 కోట్లు, పెదపూడి మండలం 10 574 పెన్షన్లకు గాను 4.31 కోట్లు, పెద్దాపురం 11800 పెన్షన్లకు గాను 4.93 కోట్లు, పెద్దాపురం అర్బన్ 6143 పెన్షన్లకు గాను 2.59 కోట్లు, పిఠాపురం 11259 పెన్షన్లకు గాను 4.67 కోట్లు, పిఠాపురం అర్బన్ 5767 పెన్షన్ల గాను 2.43 కోట్లు , ప్రత్తిపాడు 11 786 పెన్షన్లకు గాను 4.98 కోట్లు, రౌతులపూడి 8083 పెన్షన్ల గాను 3.43 కోట్లు, సామర్లకోట మండలం 11792 పెన్షన్లు గాను 4.91 కోట్లు, సామర్లకోట అర్బన్ 6431 పెన్షన్లకు గాను 2.73 కోట్లు, శంఖవరం 7698 పెన్షన్లకు గాను 3.23 కోట్లు, తాళ్ళరేవు 11582 పెన్షన్లకు గాను 4.84 కోట్లు , తొండంగి మండలం 12638 పెన్షన్లకు గాను 5.34 కోట్లు , తుని మండలం 12345 పెన్షన్లకు గాను 5.27 కోట్లు , తుని అర్బన్ 5455 పెన్షన్లకు గాను 2.34 కోట్లు , ఏలేశ్వరం మండలం 6774 పెన్షన్లు గాను 2.88 కోట్లు ఏలేశ్వరం అర్బన్ 3770 పెన్షన్లకు గాను 1.60 కోట్లు, జిల్లా మొత్తం మీద 27 7594 పెన్షన్లకు గాను 116.77 కోట్లు ఆగస్టు 1వ తేదీన పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ప్రకటనలో వివరించారు. పెన్షన్ పంపిణీకి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ తొలిరోజే నూరు శాతం పంపిణీ చేసేలా అధికారులు.. కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని పింఛన్ల పంపిణీ విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

## కమిషనర్‌ను కలిసిన సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు

### నియోజకవర్గాల అభివృద్ధిపై చర్చ





**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ సిటీ,రూరల్ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండ బాబు), పంతం నానాజీ బుధవారం నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవలే కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆమెను నగరపాలక సంస్థ కార్యాలయంలో పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు ఎమ్మెల్యేలూ తమ నియోజకవర్గం పరిధిలోని పలు అభివృద్ధి అంశాలు, సమస్యలపై కమిషనర్‌తో చర్చించారు. వీరి వెంట ఆయా నియోజకవర్గాల నాయకులు ఉన్నారు.

## అక్రమ నిర్మాణాలు

కొనసాగిస్తున్నారు. ఆ విభాగంలో పని చేసే అధికారి లక్ష లేకుంటే ఇంటికి వెళ్ళను అని టార్గెట్ పెట్టుకుని తీసుకొని వెళతారు . అగ్నిమాపక రక్షణ చర్యలు తీసుకోకుండా లోతైన సెల్లార్లు తవ్వి పెట్టుకొని మరీ అక్రమ సంపాదన దండుకుంటున్నాడు . అసలు విషయంలోకి వెళ్తే నగరపాలక సంస్థకు పన్ను ఎగవేస్తూ భారీ కమర్షియల్ నిర్మాణం నిర్మిస్తున్నాడు . ఈ నిర్మాణదారుడు ఫైర్ అండ్ సేఫ్టీ అగ్నిమాపక రక్షణ చర్యలు తీసుకోకుండా లోతైన సెల్లార్లు తవ్వి పెట్టుకొని పరిధిలో కమర్షియల్ నిర్మాణం నిర్మిస్తున్నాడు . అని నగరపాలక సంస్థ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదు . పట్టణ ప్రణాళిక విభాగం అధికారి కమర్షియల్ భవనం నిర్మాణం అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారని కమిషనర్ కు ఫిర్యాదు చేసినారు స్థానికులు . ప్రభుత్వాన్ని కట్టాల్సిన ట్యాక్స్ నాకు కట్టండి సదరు నిర్మాణదారునీతో చీకటి ఒప్పందం చేసుకుని లక్షల్లో ముడుపులు తీసుకుని ఈ అక్రమ నిర్మాణానికి పూర్తి బాధ్యత నాదేనంటూ నిర్మాణాన్ని దగ్గరుండి పూర్తి చేయించిన వైనం . ఇక్కడ నిర్మాణం సదరు అక్రమ నిర్మాణానికి టాక్స్ అసెస్మెంట్ మొత్తం కలుపుకొని ఎంత నగదు చెల్లించినారు ? కమిషనర్ వాట్ ఎంత ? టౌన్ ప్లానింగ్ అధికారి వాటా ఎంత ? ఎవరెవరు ఎంత పంచుకోవాలని? ,పంచుకున్నారు .? తెలియాల్సి ఉంది . నగరంలో అక్రమ కట్టడాలు నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదులు అందుతున్నప్పటికీ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అని ఆరా తీస్తే ఎవరి వాటాలు వారికి నెలవారీగా మొట్ట చెబుతున్నారు . ప్రణాళిక విభాగం నుండి విజిలెన్స్ అధికారులకు నెల మామూలు తీసుకుంటున్నారు కాబట్టి చర్యలుతీసుకోవడం లేదని విమర్శలు చేస్తున్నారు . పట్టణ ప్రణాళిక విభాగం అంటేనే భవన యాజమాన్యం అడలెత్తిపోతున్నారు . ప్రభుత్వాన్ని కట్టే పన్నుల సగం ముక్కు పిండి వసూలు తమ అకౌంట్లో జమ చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి . పట్టణ ప్రణాళిక ప్లానింగ్ విభాగం అధికారుల బాధ్యత రాహిత్యం అంతా ఇంత కాదు . పట్టణంలో అక్రమ నిర్మాణాలు అక్రమ సెల్లార్లు అక్రమ అంతస్తులు ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయని స్థానికులు మండిపడుతున్నారు . అయినా అధికారులలో చలనం ఉండదు . కార్పొరేషన్ పరిధిలో రెండంతస్తులకు అనుమతులు తీసుకొని ఏకంగా ఐదు అంతస్తులు నిర్మాణంతోపాటు అక్రమ సెల్లార్లో నిర్మించడం ఇక్కడ పరిపాటిగా మారింది . ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ , టౌన్ ప్లాన్ అధికారుల సిబ్బంది అవినీతి అంతా అంతా కాదని రహదారి ప్రక్కన అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోపోవటమేనక లంచాలే కారణం అని స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు ఎవరైనా ప్రశ్నిస్తే అక్రమార్కులు రాజకీయ నాయకులం అంటూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న దానికి అధికారులపై కూడా అనడంతో ఇలా అక్రమ సెల్లార్లు అక్రమ అంతస్తులతో మున్సిపల్ ఆ దానికి భారీగా గండి కొడుతున్నారు . గతంలో అధికార పార్టీ ముసుగులో అక్రమ నిర్మాణాలకు భారీగా అవినీతికి పాల్పడ్డారు . పట్టణ ప్రాణాలిక విభాగం అధికారులకు తెలిసినప్పటికీ మామూలు మత్తులో మునిగి తేలారని ఆరోపణలు లేకపోలేదు . ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఒంగోలు నగరపాల సంస్థకు వచ్చే ఆదాయానికి గండి కొట్టకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు అంటున్నారు .

## బండ్ల షాక్‌తో రేవంత్‌రెడ్డి అలర్ట్

ఎమ్మెల్యేలు పడకుండా దిద్దుబాటు చర్యలు చేపట్టారు. పార్టీలో చేరిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఘర్ వాపసీ అంటారని.. నలుగురు ఎమ్మెల్యేలు గులాబీ పార్టీ వైపు మళ్లీ వెళ్తారనే ప్రచారం నేపథ్యంలో రేవంత్ రెడ్డి మేల్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు, గవర్నర్ ప్రమాణస్వీకారం ముగిసిన వెంటనే ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. కాంగ్రెస్‌లో చేరిన 9 మంది ఎమ్మెల్యేలతో భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని మాజీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ఇచ్చిన విందుకు రేవంత్ హాజరయ్యారు.

**బుజ్జగింపులు :** ఈ విందుకు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షి తదితరులు హాజరయ్యారు. అయితే ఈ సమావేశానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మినహా కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. వారితో రేవంత్ సుదీర్ఘంగా మంతనాలు జరిపారు. మీకు న్యాయం చేస్తామని.. పదవులు, కాంట్రాక్టులు వంటి హామీలు ఇచ్చినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీరు చెప్పిన వారికే పదవులు వంటివి హామీ కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది.

**పార్టీ మారొద్దని విజ్ఞప్తి :** మళ్లీ బీఆర్ఎస్ పార్టీలోకి చేరద్దని రేవంత్ బతిమిలాడినట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. వేరే నిర్ణయం తీసుకోవద్దని.. కాంగ్రెస్‌లో కొనసాగాలని మున్షీ తదితరులతో రేవంత్ హామీ ఇప్పించినట్లు వార్తలు వస్తున్నాయి. బండ్ల కృష్ణ మోహన్ తొందరపడి వెళ్లిపోయాడని.. మీరు అలా చేయొద్దని చెప్పినట్లు తెలుస్తోంది. అసంతృప్తితో ఉన్న పార్టీ ఎమ్మెల్యేలు రేవంత్ ఇచ్చిన హామీలతో కొంత మెత్తబడినట్లు సమాచారం. తిరిగి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లబోమని హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.


**హాజరైన ఎమ్మెల్యేలు వీరే :** పోచారం శ్రీనివాస్ రెడ్డి- బాన్సువాడ, అరికపూడి గాంధీ - శేరిలింగంపల్లి, ప్రకాష్ గౌడ్- రాజేంద్రనగర్, గూడెం మహిపాల్ రెడ్డి- పటాన్‌చెరు, కడియం శ్రీహరి- స్టేషన్ ఘన్‌పూర్, కాలె యాదయ్య- చేవెళ్ల, డాక్టర్ సంజయ్ కుమార్, తెల్లం వెంకట్రావు- భద్రాచలం,దానం నాగేందర్- ఖైరతాబాద్,

**ఎమ్మెల్సీలు :** భాను ప్రసాద్, బసవరాజు సారయ్య, దండె విఠల్, బొగ్గారపు దయానంద్, యెగ్గె మల్లేశం, ఎంఎస్ ప్రభాకర్

## అదానీ, విక్రమ్ భారీ విరాళాలు

కూడా ఒక్కొక్కరూ రూ.5కోట్ల విరాళాన్ని సీఎం సహాయనిధికి అందిస్తున్నట్లు ప్రకటించారు. వయనాడ్ ఘటనపై నటుడు విక్రమ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ఆదుకునేందుకు సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.20లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. మరోవైపు మలయాళ చిత్ర పరిశ్రమ వయనాడ్ ఘటనపై విచారం వ్యక్తం చేసింది. కొన్ని రోజుల పాటు సినిమా ఫంక్షన్లు, కార్యక్రమాలు నిలిపివేస్తున్నట్లు పలు చిత్ర బృందాలు ప్రకటించాయి.

## ఎం.ఎస్.ఆర్‌కు డా. కార్తీక్ సింగంపల్లి ఘన నివాళి



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రజా సేవకులు స్వర్గీయ మేడపాటి సీతా రామిరెడ్డి జయంతి సందర్భంగా స్థానిక హైటెక్ బస్ స్టాప్ వద్ద ఎం.ఎస్.ఆర్ విగ్రహానికి సామాజిక ఉద్యమ కారుడు డా. కార్తీక్ సింగంపల్లి పూలమాల వేసి నివాళి అర్పించారు. సీతారామిరెడ్డి సమాజానికి సేవచేయడంలో చూపిన చొరవ ఎప్పటికీ మరవలేనిదని,ఆయన ఆదర్శాలను మనందరం పాటించడం ద్వారా సమాజ సేవలో ముందుకు సాగాలన్నారు. సుబ్బారెడ్డి, సుబ్రమణ్యం, భాష, షరీఫ్, గౌరీపట్నం శ్రీనివాస్ కృష్ణ తదితరులు నివాళులు అర్పించారు.

## ఎడిటర్ వాయిస్

# నిర్లక్ష్యం వీడాలి

వర్షాల కారణంగా సెల్లార్‌లోని లైబ్రరీలోకి భారీగా వరద నీరు రావడంతో, వారు బలయ్యారు. ఇది ముమ్మాటికీ మానవ నిర్లక్ష్య విషాదం! ఐఎఎస్ సహా ఏ ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలన్నా మహా నగరాల్లో లక్షలు ఖర్చు చేసి, కోచింగ్ తీసుకుంటేనే సాధ్యం అనే భావన అభ్యర్థుల్లోనూ, వారి తల్లిదండ్రుల్లోనూ ఉంది. దీన్ని ఆసరాగా తీసుకుని పుట్టగొడుగుల్లా లక్షల సంఖ్యలో కోచింగ్ సెంటర్లు పుట్టుకొస్తున్నాయి. ఢిల్లీలోనే వెయ్యికిపైగా సెంటర్లున్నాయి. అగ్నికీలల్లో హాహాకారాలు చేస్తూ 22 మంది విద్యార్థులు బలైన 2019 నాటి గుజరాత్ సూరత్‌లోని కోచింగ్ సెంటర్ ఘటనను గుర్తుకు తెచ్చేలా% నేటి ఘటన ముగ్గురిని జలసమాధి చేసింది. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు పాలకులు మొసలి కన్నీరు కార్చడం, హడావిడి చేయడం ఆ తరువాత మరిచిపోవడం అలవాటుగా మారిపోవడమే ఈ విషాదాలకు కారణం. భారీ వర్షాలు వరదలు వస్తే ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ తదితర మహా నగరాలన్నీ రోజుల తరబడి నీట మునగడం సర్వ సాధారణ విషయంగా మారిపోయింది. ఇటువంటి పరిస్థితుల్లో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్న స్పృహ పాలకులు, అధికారుల్లో ఏ కోశానైనా ఉందా? భవనాల బేస్‌మెంట్లలో వెంటిలేషన్ ఉండదు. లోపలికి రావడం, బయటకు వెళ్లడం ఒక సవాలే. నీరు బయటకు వెళ్లే మార్గమే లేదు. వాహనాల పార్కింగ్, స్టోర్ రూమ్‌లు, విద్యుత్ పరికరాలు, జనరేటర్లు వంటి వాటికే సెల్లార్‌లు వినియోగించాలని నిబంధనలున్నాయి. ఎన్‌ఒసికి భిన్నంగా సెల్లార్‌లో రావూస్ ఐఎఎస్ అకాడమీ లైబ్రరీ ఏర్పాటు చేసింది. నెలకు రూ.5 వేలు ఫీజు చెల్లిస్తేనే లైబ్రరీలోకి అనుమతిస్తారని, బయో మెట్రిక్ డోర్ ఏర్పాటు చేశారని విద్యార్థులు చెబుతున్నారు. అది తెరుచుకోకపోవడం వల్లే తెలుగమ్మాయి తాన్యా సోనిసహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఘటన జరిగిన తరువాత ఎనిమిదిమందిని అరెస్టు చేయడం, అధికారులపై చర్య తీసుకోవడం, బుల్డోజర్లతో కొన్ని ఆక్రమణలను తొలగించడం, రావూస్ అకాడమీ సహా 13 కోచింగ్ సెంటర్ల బేస్‌మెంట్ల మూత, సెల్లార్‌లలో నిర్మాణాలకు సీల్ వేయడం చకచకా జరిగిపోయాయి. ఘటనకు ముందే ఇలాంటి ప్రమాదానికి అవకాశముం దంటూ ఎందరో ఫిర్యాదులు చేసినా ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసిడి) మొద్దు నిద్రపోయింది. గత వారమే ఓ ఐఎఎస్ అభ్యర్థి విద్యుత్‌షాక్‌తో మరణించినా చలనం లేదు. 'ఎన్‌ఒసి లేకుండా బేస్‌మెంట్‌లో తరగతి గది నడుపుతున్నారు. సరైన వెంటిలేషన్ కూడా లేదు. పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉంది. విద్యార్థుల ప్రాణాలను పణంగా పెడుతున్నారు.' అంటూ ప్రమాదా నికి గురైన సంస్థ విద్యార్థి ఒకరు నెల రోజుల క్రితమే ఎంసిడికి ఫిర్యాదు చేశారు. మధ్యలో రెండుసార్లు రిమైండర్లు పంపి 'సార్.. ఇది అత్యవసర సమస్య.. విద్యార్థుల ప్రాణాలకు భద్రత కల్పించండి అంటూ మొరపెట్టుకున్నా వినేవారే కరువయ్యారు. నేటికీ ఆ ఫిర్యాదు 'ప్రాసెస్'లోనే ఉంది! కనీస సౌకర్యాలు, భద్రత, వెంటిలేషన్ కూడా లేని నరకంలో ఉన్నామంటూ లక్షలు ఫీజు కట్టిన ఓ విద్యార్థి సిజెఐకి లేఖ రాశారు. కోచింగ్ సెంటర్ల ధనాపేక్ష, అధికార యంత్రాంగం నేరపూరిత నిర్లక్ష్యానికి ఇకనైనా స్వస్తి పలకాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# భయపెడుతున్న మొండితనం

**గత సంవత్సరాలలో ఏ వ్యూహాన్ని అనుసరిస్తూ వచ్చారో ఇప్పుడూ అదే అనుసరించారు. ఆ వ్యూహం ఏమంటే: అదనపు ఆర్థిక వనరులను సమీకరించడానికి ఎటువంటి ప్రయత్నాలూ చేయకపోవడం, పన్నుల ద్వారా వచ్చే ఆదాయం కాకుండా ఇతర మార్గాల్లో వచ్చే ఆదాయాన్ని (ఇందులో ఎక్కువ భాగం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాకు వచ్చే లాభాలు ఉంటాయి), పెట్టుబడి వ్యయాన్ని పెంచడానికి కొంతవరకు ఉపయోగించడం (ముఖ్యంగా మౌలిక వసతుల కల్పన రంగంలో), కొన్ని పద్దుల కింద సంక్షేమ వ్యయం గనుక పెరిగితే తక్కిన పద్దుల కింద సంక్షేమ వ్యయానికి కోత పెట్టడం, బడా పెట్టుబడి దారులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారంగా బడ్జెట్‌లో వారికి కేటాయింపులు పెంచడం.వీటన్నింటినీ నేను వరుసగా వివరిస్తాను.**



2023-24 బడ్జెట్ (సవరించిన అంచనాలు)తో పోల్చితే 2024-25 బడ్జెట్ (బడ్జెట్ అంచనాలు)లో రాష్ట్రాలకు బదలాయించే భాగంతో సహా మొత్తం ప్రభుత్వ వ్యయం 7.35 శాతం పెరుగుతుందని ప్రతిపాదించారు. అంటే జిడిపిలో కేంద్ర ప్రభుత్వ వ్యయం వాటా తగ్గుతుందన్నమాట. ఇప్పుడు ఉపాధి అవకాశాలను పెంచడానికి ప్రభుత్వ వ్యయాన్ని బాగా పెంచాలి. కాని దానికి పూర్తి వ్యతిరేక దిశలో ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించారు. ఈ వికృత చర్యకు కారణం ఆర్థిక వనరుల కొరత ఉండడం ఎంత మాత్రమూ కాదు. వాస్తవానికి జిడిపి తో పోల్చినప్పుడు పన్ను నిష్పత్తి 2021-22 లో 11.5 శాతం, 2023-24లో 11.7 శాతం, ఇప్పుడు 2024-25లో 11.8 శాతంగా ఉంది. అంటే పన్నుల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలనే ప్రయత్నం ఈ ప్రభుత్వం వైపు నుండి ఏ మాత్రమూ లేదు. ఇక పన్నుల ద్వారా కాకుండా ఇతరత్రా వచ్చే ఆదాయం 2023-24తో పోల్చితే 2024-25లో 36 శాతం పెరుగుదల నమోదు చేస్తుందని అంచనా వేశారు. అందులో డివిడెండ్ల ద్వారా, లాభాల ద్వారా (ముఖ్యంగా రిజర్వు బ్యాంకు లాభాల ద్వారా) లభించేది 70 శాతం పెరుగుదల నమోదు చేయనుంది. ఇక ఖర్చు వైపు చూద్దాం. ప్రభుత్వ వ్యయం మొత్తంగా 7.35 శాతం మాత్రమే పెరుగుతుంది. అందులో పెట్టుబడి వ్యయంలో (దీనిలో రాష్ట్రాలకు ప్రాజెక్టు పెట్టుబడుల నిమిత్తం బదలాయించేది కూడా ఉంటుంది) మాత్రం 17 శాతం వృద్ధి ఉండనుంది. ఇది పైకి చూడడానికి మంచి పరిణామంగానే కనిపిస్తుంది. కాని, ఈ ప్రాజెక్టులు శ్రామిక ప్రజల జీవితాల మీద ఎటువంటి ప్రభావాన్నీ చూపించలేవు. పైగా దానిలో విదేశాల నుండి దిగుమతి చేసుకునే సరుకులు, సేవల నిమిత్తం విదేశాలకు తరలిపోయే భాగం ఎక్కువగా ఉంటుంది. అందుచేత దేశీయంగా ఉద్యోగాలను కల్పించే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. పైగా, పెట్టుబడి వ్యయం పెరిగినందున, తక్కిన ప్రభుత్వ వ్యయం బాగా తగ్గిపోతుంది. దాని ఫలితంగా దేశీయంగా డిమాండ్ తగ్గుతుంది. అది నిరుద్యోగాన్ని మరింత పెంచుతుంది. తన బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిరుద్యోగాన్ని గురించి ప్రస్తావించారు. కాని అందుకు సూచించిన పరి ష్కారం చూస్తే ఆమెకు ఉన్న అవగాహనా రాహిత్యం బైటప డుతుంది. ఉద్యోగాల కల్పనకోసం ఆమె మూడు పథకాలను ప్రతిపాదించారు. ఈ పథకాల ద్వారా ఉద్యోగులకు, యజమానులకు సొమ్మును చెల్లిస్తారు. కొత్త ఉద్యోగాల కల్పనను ప్రోత్సహించేందుకు ఈ చెల్లింపులు చేస్తారు. ప్రధానంగా ఈ స్కీములు సంఘటిత రంగానికి వర్తిస్తాయి. అందులో ఉద్యోగులకు చెల్లింపుల కోసం కేటాయించినప్పటికీ, ఆ మేరకు యజమానులు ఉద్యోగుల వేతనాలను తగ్గించే అవకాశం ఉంది. ఆ విధంగా యజమానులు ప్రయోజనం పొందుతారు. ఇది కాకుండా నైపుణ్యం పెంపొందించేందుకు ఒక పథకాన్ని ఆమె ప్రతిపాదించారు. దాని వలన కొత్త ఉద్యోగాలు లభిస్తాయని ఆమె చెప్పుకొచ్చారు. ఈ నిధుల కేటాయింపు పథకం వెనుక ఉన్న అంతస్సూత్రం ఏమంటే ఉద్యోగులకు చెల్లించే వేతనాలు తక్కువగా ఉంటే ఎక్కువ ఉద్యోగాలు ఏర్పడతాయి అని. ఇది బూర్జువా ఆర్థిక శాస్త్రానికి అత్యంత ఇష్టమైన సూత్రం. కాని అది ఎంత మాత్రమూ సరైనది కాదు. యజమానులు చెల్లించవలసిన జీతాల వాటా తగ్గితే ఆ తగ్గిన మొత్తాన్ని యజమానులు తమ జేబులో వేసుకుంటారే తప్ప కొత్త ఉద్యోగాలను కల్పించరు. నైపుణ్యాన్ని కల్పించే పథకాల వలన కొత్త ఉద్యోగాలు వస్తాయన్నదీ ఆ బూర్జువా ఆర్థికవేత్తల సిద్ధాంతమే. దాని ప్రకారం, మార్కెట్‌లో స్థూల డిమాండ్ ఎప్పుడూ ఒకే తీరుగా ఉంటుంది. ఉన్న ఉద్యోగాలకు సరిపోయే నైపుణ్యాలు ఉన్నవారు లేకుంటే అప్పుడు ఉద్యోగాలు నిండవు. ఉన్న నిరుద్యోగులకు సరిపడా ఉద్యోగాలైతే ఉంటాయి కాని, వారికి తగిన నైపుణ్యం లేనందువల్లే ఆ ఉద్యోగాలు నిండడం లేదు. %-% ఇదీ ఆ సిద్ధాంతం. ఈ రెండు సిద్ధాంతాలూ పూర్తిగా తప్పు. సరుకులను ఉత్పత్తి చేసిన మేరకు వాటికి డిమాండ్ ఎప్పుడూ ఉండనే వుంటుంది అన్నదే ఆ సిద్ధాంతం (దీనినే సే సూత్రం అంటారు). ఈ వాదనను మార్క్స్ పూర్తిగా వ్యతిరేకించాడు. మళ్ళీ 75 సంవత్సరాల తర్వాత కీన్స్ కూడా ఈ సూత్రాన్ని వ్యతిరేకించాడు. అంతదాకా ఈ సే సూత్రాన్ని చాలా బలంగా నమ్ముతూ వచ్చారు.

### ఉద్యోగ విరమణ చేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని

## ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘ ఉద్యోగ విధులు నిర్వహించి 31.07.2024 వ తేదీకి రిటైర్ అయిన ఇద్దరు ఎస్.ఐలు మరియు ముగ్గురు ఎ.ఎస్.ఐ లు ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఆత్మీయ సత్కారం చేసి అభినందించారు. జిల్లా ఎస్పీ ప్రభుత్వం నుండి రావాల్సిన ఉద్యోగ విరమణ ప్రయోజనాలను అతి త్వరగా ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలనా అధికారి ని ఆదేశించారు. పదవీ విరమణ చేసిన అధికారుల భవిష్యత్తు జీవితం ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాలతో, ఐశ్వర్య ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో చిరకాలం జీవించాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎస్పీ తో అడిషనల్ ఎస్పీ పరిపాలన ఎంజేవి భాస్కర రావు, అడిషనల్ ఎస్పీ సెబ్ శ్రీలక్ష్మి, పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు ఉద్యోగ విరమణ చేసిన సిబ్బంది కుటుంబ సభ్యులు వున్నారు.

## ప్రజలను నమ్మించి మోసం చేసిన చంద్రబాబు


### రాష్టంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి : ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. అమలు కాని హామీలను ఎన్నికల సమయంలో వాగ్దానం చేసి తీరా అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయడానికి భయమేస్తుంది అనటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ప్రజలకు ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని అన్నారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో జూన్ మొదటి వారంలోని విద్యార్థుల తల్లుల ఖాతాలో అమ్మబడి పథకం పడేదని మరియు రైతు భరోసా, విద్యా దీవెన,విద్యా వసతి దీవెన, మత్స్యకార భరోసా వంటి పథకాలను ప్రతీ సంవత్సరం ప్రతి నెలలో పథకాల క్యాలెండర్ విడుదల చేసి క్రమం తప్పకుండా అమలుపరిచేవారని, కానీ చంద్రబాబు ఈ పథకాలను ఎత్తివేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. 2014-19 సంవత్సరంలో చంద్రబాబు దిగిపోయే సమయానికి ప్రభుత్వ ఖజానాలో కేవలం 100 కోట్లు నిల్వ ఉంచారని, కానీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దిగిపోయే సమయానికి ప్రభుత్వ ఖాతాలో ?7,000 కోట్ల రూపాయలు నిలువ ఉండి, కేంద్రం నుండి 5600 కోట్లు నిధులు మంజూరైనవని తెలియజేశారు. దాదాపుగా 13 వేల కోట్ల రూపాయలు ఖజానాలో ఉండి కూడా ఇంతవరకు ఏ సంక్షేమ పథకము అమలు చేయలేదని, అమలు కాని హామీలని చంద్రబాబు నాయుడుకు తెలిసి కూడా ప్రజలను నమ్మించి మోసం చేశారని ప్రజలు మీ సూపర్ సిక్స్ పథకాలకు భ్రమ పడి ఓట్లు వేసి మిమ్మల్ని అత్యధిక సీట్లతో నెగ్గిస్తే మీరు అసెంబ్లీ సాక్షిగా ఈ సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడానికి భయమేస్తుందని చెప్పడం విడ్డూరంగా ఉందని, ఇది మీ మోసపూరిత వ్యక్తిత్వానికి నిదర్శనమని తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరానికి తక్షణమే మీరిచ్చిన తల్లికి వందనం పథకం ప్రతి కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు.

## మినీ కథ

# నానమ్మ నాతో ఉండాలి



భూతద్దాల కళ్ళజోడు పదేపదే సరి చేసుకుంటూ నా రాక కోసం గుమ్మంలో ఎదురుచూసే నానమ్మ ఎప్పుడూ నాతోనే ఉండాలి. అమ్మ కోప్పడితే అల్లరి ఎందుకురా కన్నా అంటూ బుంగమూతిపెట్టిన నా బుగ్గపై ఓ ముద్దు ఇచ్చి లాలించే నానమ్మ నాతో ఎప్పుడూ ఉండాలి. ప్రతిరోజూ సాయంత్రం పెరట్లో మంచం పై కూర్చోబెట్టి అన్నం తినిపిస్తూ చందమామను చూపించి నువ్వు చందమామలా ఉంటావు రా అంటూ నా ముఖాన్ని తనివి తీరా ముద్దాడుతూ ఉండే నానమ్మ ఎప్పుడూ నాతోనే ఉండాలి. నే చదవట్లేదని నాన్నతో చాడీలు చెప్తున్న అమ్మని వారిస్తూ వాడింకా పసివాడే అంటూ నన్ను వెనకేసుకొచ్చే నానమ్మ ఎప్పుడూ నాతోనే ఉండాలి. పండుగ వస్తే చాలు ఏమి కావాలిరా చింటూ అంటూ నాకోసం ప్రేమతో పిండి వంటలు చేసి, తినిపించే నానమ్మ ఎప్పుడూ నాతోనే ఉండాలి. మార్కులు తక్కువ వచ్చాయేంటని నాన్న చెయ్యెత్తి కొట్టేలోపే నన్ను వాటేసుకుని నా ఒంటిపై దెబ్బ పడనీయకుండా కాపాడే నానమ్మ ఎప్పుడూ నాతోనే ఉండాలి. ఆటలాడుతూనే తగిలించుకున్న చిన్న చిన్న గాయాలకి నా కంటే ఎక్కువ బాధపడుతూ తన కళ్ళల్లోంచి జారిపడే కన్నీటి బొట్లు చెంగుతో తుడుచుకుంటూ నువ్వు నా ప్రాణం రా.. అని కౌగిలించుకుని, లాలించే నానమ్మ ఎప్పుడూ నాతోనే ఉండాలి. నా భావాలను ముందుగానే పసిగట్టి, నాకు సలహాలిస్తూ.. నా వెన్నంటి నిలిచే నానమ్మ నాకు మంచి స్నేహితురాలు కూడా. నాకు ప్రాణం లేని బొమ్మలు వద్దు. ప్రేమను పంచే నానమ్మే కావాలి. నాన్నకు నడక నేర్పి, ఇప్పుడు నడవలేని పరిస్థితిలో ఉన్న నానమ్మకు సపర్యలు చెయ్యలేక వృద్ధాశ్రమానికి పంపి నా నుండి దూరం చేస్తున్న అమ్మానాన్నకు- 'పంపొద్దు' అని అర్థమయ్యేలా ఎలా చెప్పను? 'నానమ్మ మరబొమ్మ కాదు మనసున్న అమ్మ అని.!' ఎలా చెప్తే తెలుసుకుంటారు వీళ్ళు? 'తన ప్రపంచం నేనేనని అందుకే చేతులెత్తి నమస్కరిస్తూ విన్నవిస్తున్నా.. అందరికీ వృద్ధాశ్రమానికి పెద్దవారిని పంపించే ముందు నాలాంటి పసివాళ్ల గురించి కూడా ఓసారి ఆలోచించండి అని. మాకు చెందాల్సిన ప్రేమను మా నుంచి దూరం చేయొద్దని.




# షిర్డీ సాయి తత్వమిదే

షిర్డీ సాయిబాబా తత్వమేమిటని పరిశీలిస్తే, మత సమన్వయాన్ని ప్రబోధించి, మత సామరస్యాన్ని పెంపొందించి, మతంలో వున్న లోపాల్ని సరిదిద్ది, సంఘం ఆచరించాల్సిన సరైన విధానాన్ని బోధించారని సాయి తత్వాన్ని కూలంకషంగా పరిశీలించిన పెద్దలు చెబుతారు. భక్తి, జ్ఞాన, కర్మ మార్గాలు మూడింటినీ మేళవించి, వీటిని ఒకే మార్గంలో ఆచరించడం సాధ్యమని తాను ఆచరించి మరీ సామాన్యులకు చూపించారు. షిర్డీ సాయి భక్తి మార్గాన్ని అనుసరించినప్పటికీ ఎలాంటి మంత్ర తంత్రాలకు ప్రాధాన్యం ఇవ్వలేదు. ఆయన ఎవరికీ ఏ మంత్రాన్నీ ఉపదేశించలేదు. ఏ యోగ మార్గాన్నీ ఆయన ఆచరింపచేయలేదు. పూజా విధానమంటూ ఏ ప్రత్యేక పూజా విధానాన్నీ ఆయన ప్రతిపాదించలేదు. హఠయోగాన్ని, షట్కర్మల్ని ఆచరిస్తానని తన వద్దకు వచ్చిన కన్నడ ప్రాంతానికి చెందిన యోగిని కూడా ఆ పద్ధతుల నుంచి విముఖుడిని చేశారు. ఏకాదశి నాడు ఉపవాసాలనే తంతు నుంచి కూడా ఆస్తికులను విముక్తులను చేయించి, వారికి తిండి తినిపించమే కాకుండా ఉల్లిపాయలు కూడా వారిచేత తినిపించారు. తిథి, వార, నక్షత్రాలకు ఆయన ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వలేదు. ధ్యాన మార్గానికి పట్టం కడుతూనే, భక్తి, ప్రేమల్ని ప్రోత్సహించారు. ధ్యాన మార్గంలో నడవలేమని అనుకునే వారిని సాకారం నుంచి నిరాకారం వైపు ప్రయాణం చేయమని ప్రబోధించారాయన. రాధాబాయి దేశ్‌ముఖ్ అనే వృద్ధ మహిళ దగ్గర మాత్రమే ఆయన నిజమైన ధ్యానమార్గాన్ని సవివరంగా బోధించారు. గురుశిష్య బంధాన్ని, గురువుకున్న ప్రాధాన్యాన్ని, ధ్యాన సాధన ప్రాధాన్యాన్ని ఆయన కూలంకషంగా వివరించారు. ఆత్మజ్ఞాన, సాధన మార్గంలో నడవాలనుకునే వారికి హృదయ వైశాల్యం వుండాలని, ఎల్లప్పుడూ ఆత్మను చూసుకోగలిగే శక్తిని సాధన ద్వారా అభివృద్ధి చేసుకోవాలని సాయిబాబా సూచించారు. ఆత్మజ్ఞాన సాధకుడయినప్పటికీ ఇంద్రియ నిగ్రహం అంత తేలిగ్గా అలవడని, దాన్ని ప్రతినిత్యం సాధనతో అలవరుచుకోవాలని తార్కాణాలతో సహా నిరూపించారు. ప్రారబ్ధ కర్మలతో బాధల్ని అనుభవిస్తున్న మానవుల బాధలన్నిటినీ తాను స్వీకరించి వాళ్ళను బాధల నుంచి విముక్తులను చేశారని అనిపిస్తూ వుంటుంది. కొలిమిలో పడిన పసిబిడ్డను తన చేతిని కాల్చుకుని బాబా రక్షించారు. భక్తుడి చెడు కర్మను తానే అనుభవించి అతని కష్టాన్ని తొలగించిన బాబా విధానమే ఆయన అసలైన మార్గం అని మనకు అవగతం అవుతుంది. కుచేలుడి దారిద్ర్యం మొత్తాన్నీ మూడు పిడికిళ్ళ అటుకులు తీసుకోవడం ద్వారా తొలగించిన శ్రీకృష్ణుడి తరహాలో బాబా తన భక్తుల బాధల్ని, ఆకలిని, వ్యాధులను తొలగించారు. వారి బాధలను ఆయన భరించారు. ఇలాంటి తత్వాన్ని బాబా తప్ప మరే సిద్ధ పురుషుడూ ప్రదర్శించలేదు.



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం/ ఆగస్టు/1/2024

www.viswamvoice.com




# కేంద్ర బడ్జెట్‌తో ఏపీకి రూ 50వేల కోట్ల లబ్ది

- గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రానికి కేటాయింపులు
- అన్నిరంగాల్లో రాష్ట్రాభివృద్ధికి కేంద్ర నిధులు దోహదం
- నేరస్తులపై చర్యలు తీసుకుంటే వేధింపులు అవుతాయా?
- జగన్ కాంగ్రెస్ గూటికి చేరడం ఖాయమేనని ఢిల్లీ సంఘటన రుజువు
- అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మోదీ నాయకత్వం భారత్ దేశం 8.2 శాతం అభివృద్ధి సాధించిందని, తాజాగా ప్రకటించిన కేంద్ర బడ్జెట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ కి 50 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఏపీ ని అన్నివిధాల ఆదుకునేలా కేంద్రం బడ్జెట్ ఉందన్నారు. స్థానిక క్వారీ ఏరియాలోని బిజెపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువత, మహిళా, గ్రామీణ, రైతులకు లబ్ధిపొందేలా కేంద్ర బడ్జెట్ ఉందన్నారు. జగన్ 5 సంవత్సరాలు పాలనలో ఏపీ ఆర్థిక వ్యవస్థ కుప్ప కూలిపోయిందని ఆయన పేర్కొంటూ, ఈ నేపథ్యంలో కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి కేటాయింపులు వికసిత ఆంధ్రప్రదేశ్ కి అద్దం పడుతున్నాయని అన్నారు. అన్ని రంగాల్లో పురోగమించడానికి ఈ కేటాయింపులు దోహదపడ్డాయని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక ఇంతపెద్ద ఎత్తున బడ్జెట్ లో ఏపీకి కేటాయింపులు చేయడం ఇదే తొలిసారిగా ఆయన విశ్లేషించారు. అన్ని రంగాలను స్పృశిస్తూ సాగిన కేంద్ర బడ్జెట్ ని ప్రజలు మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నారని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం అమరావతిని గాలికొదిలేసిందని ఆయన ఆవేదన చెందారు. అయితే అమరావతి రాజధాని కోసం 15వేల కోట్లు కేంద్రం బడ్జెట్‌లో ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు. కీలమైన పోలవరం ప్రాజెక్ట్ ని కూడా కేంద్రమే నిర్మిస్తుందని, పోలవరం ఆంధ్ర ప్రదేశ్ కే కాకుండా దేశానికి ఆహార బండగారంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొనడం అభినందనీయమని రామకృష్ణారెడ్డి అన్నారు. అలాగే వెనుకబడిన జిల్లాలకు నిధులు కేటాయిస్తామని చెప్పడంతో పాటు అందులో ప్రకాశం జిల్లాను కూడా చేరుస్తామనడం విశేషంగా ఆయన చెప్పారు. పూర్వోదయ పథకంలో ఏపీ కి చోటు కల్పించారని, రైల్వే సంబంధించి 9 వేలకోట్లు బడ్జెట్ లో ప్రకటించారని, వ్యవసాయ రంగానికి మేలు చేకూర్చేలా బడ్జెట్ రూపొందించారని రామకృష్ణారెడ్డి చెప్పారు. మద్దతు ధరలు కూడా పెరుగుతాయన్నారు. పురుగు మందులు వాడకం వలన ఆహారం కలుషితం అవుతోం దని గ్రహించి, కోటిమంది రైతులను సేంద్రియ ఎరువు లవైపు మళ్లించడానికి బడ్జెట్ లో ప్రతిపాదించారని ఆయన చెప్పారు. సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వెయ్యడానికి అనేక రాయితీలు ప్రకటిం చారని ఆయన తెలిపారు. విద్య, వైద్య, వ్యవసాయానికి బడ్జెట్లో పెద్ద పీట వేసారని, పెట్రో యూనివర్సిటీ కి 160 కోట్లు కేటాయించారని ఆయన చెప్పారు. బడ్జెట్ లో రాష్ట్రానికి తగిన నిధులు కేటాయించనందుకు ప్రధాని మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి , కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల హామీకి కట్టుబడి, మొదటి 60 రోజుల్లోపే కూటమి ప్రభుత్వం హామీలు నెరవేరు స్తోందని ఒక ప్రశ్నకు సమాధానంగా ఎమ్మెల్యే రామకృ ష్ణారెడ్డి చెప్పారు. అవ్వాతాతలకు పెన్షన్లు పెంచి ఇస్తున్నారని, ల్యాండ్ టైటాటిలింగ్ రద్దు అయిపోయిందని, అన్న క్యాంటీన్ ఆగస్టు 15 నాటికీ మొదలు కానున్నాయని, అలాగే మిగిలిన అన్ని పథకాలు అమలవుతాయని రామకృష్ణారెడ్డి చెప్పారు. కేంద్రం ఏపీకి కేటాయింపులు జగన్ చూసిన తరువాత వెనకడుగు వేసారని, గతంలో తాను చెప్పిన విధంగా ఇండియా కూటమి వైపు జగన్ అడుగులు పడుతున్నాయని ఆయన మరోప్రశ్నకు సమాధానంగా చెప్పారు. వైయస్‌ఆర్ సీపీ కాంగ్రెస్ లో విలీనం అవ్వడం ఖాయమని ఆయన వ్యాఖ్యానించారు. డిల్లీలో జగన్ ధర్నా చేసిన సందర్భంగ ఇండియా కూటమికి చెందిన అఖిలేష్ యాదవ్ హాజరయిన విషయాన్నీ ఆయన ప్రస్తావించారు.

శాంతి భద్రతలు రాష్ట్రంలో అదుపులోనే ఉన్నాయని, కక్ష సాధింపు చర్యలు ఉండబోవని అయితే చేసిన తప్పులకు శిక్ష ఉంటుందని రామకృష్ణారెడ్డి చెప్పారు. తప్పులు చేసినపుడు ఎలా వదులుతారని ఆయన ప్రశ్నించారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకి వస్తున్నాయని ఆయన ప్రస్తావిస్తూ, చర్యలు తీసుకుంటే వేధింపు ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. నేరస్తులపై చర్యలు తీసుకుంటుంటే కక్ష సాధింపు చర్యలు అంటున్నారని ఆయన వాపోయారు. రాష్ట్రంలో ప్రస్తుతం వైసిపి నేతలను చూస్తుంటే దొంగే దొంగ దొంగ అన్నట్టుగా ఉందని రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. అవినీతి అక్రమాలు అన్యాయాలకు జగన్ మోహన్ రెడ్డి కేరాఫ్ అడ్రస్ అని, వాటిపై సర్వహకులు జగన్మోహన్ రెడ్డికే చెందుతాయని ఆయన ఎద్దేవా చేసారు. బిజెపి జిల్లా అధ్యక్షులు బొమ్ముల దత్తు, రేలంగి శ్రీదేవి, అడబాల రామకృష్ణ, కురగంటి సతీష్,వీరా వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు సహాయక చర్యలు క్షేత్రస్థాయిలో
# ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడండి

**జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్**





**అమలాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇటీవల సంభవించిన గోదావరి వరదల మూలంగా ముంపు ప్రభావిత గ్రామాలలో వరద సహాయక చర్యలు మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో ముంపు బాధితులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సంతృప్తికర స్థాయిలో సహాయక చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు మండల ప్రత్యేక అధికారులు తాసిల్దార్లతో సమావేశం నిర్వహించి గోదావరి వరద సహాయక చర్యలపై అధికారులకు స్పందన, తీరు తెన్నులపట్ల సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 సంవత్సరంలో సంభవించిన గోదావరి వరదల అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు కార్యాచరణ అమలు చేయడం సత్ఫలితాలను ఇచ్చిందన్నారు మండల ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో గోదావరి హెచ్చరి కల ప్రాథమిక స్థాయి నుండి మండల స్థాయి సిబ్బంది ముందస్తు కార్యాచరణ ప్రణాళికల ద్వారా ముంపు గ్రామాలలో సహాయక చర్యల పట్ల ముంపు బాధితులలో మనోధైర్యాన్ని పెంపొంది స్తూ ముంపు బాధితుల అందరికీ వారి అవసరాల మేరకు రాకపోకల కొరకు బోట్లు, తదుపరి త్రాగునీరు సరఫరా ఆహార ప్యాకెట్లు సరఫరా, నిత్యవ సర వస్తువులైన 25 కేజీల బియ్యం లీటర్ పామా యిల్ కిలో కందిపప్పు కిలో ఉల్లిపాయలు కిలో బంగాళా దుంపలు పారదర్శకంగా అందించడంతో పాటు అవసరమైన చోట్ల పునరావాస కేంద్రాలను ప్రారంభించి పంపు బాధితులకు భరోసాను కల్పించ డంలో జిల్లా యంత్రాంగం సత్ఫలితాలను సాధించిందన్నారు. జిల్లా కలెక్టర్ వారి ముందస్తు ఆదేశాల మేరకు ముంపు ఇబ్బం దులను స్థానిక ప్రజానీకం మండల ప్రత్యేక అధికారులకు దశలవారీగా తెలుపుతూ వాటిపై వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్ట డంతో అన్ని ప్రక్రియలు సజావుగా జరిగాయని ప్రత్యేక అధికారులు జిల్లా కలెక్టర్కు విన్నవిం చారు. మండలాల వారీగా సహా యక చర్యల నిర్వహణ తీరును ఆయన సమీక్షించారు. పశువులు గొర్రెలు మేకలు తరలింపు పై ఒక ప్రామాణిక ప్రొసీజర్ ను ఇకపై అమలు చేయా లని ఆయన అధికారులకు సూచిం చారు. అదేవిధంగా పశు గ్రాసం కొరకు ఎండు గడ్డిని బండిల్స్ వారీగా సేకరిస్తూ నిల్వలు చేయా లని సూచించారు. వరదల మెటీరియల్ అయిన లైఫ్ జాకెట్లు ఇతర సామాగ్రి భద్రపరిచేందుకు ఒక గోదాము ను ఎంపిక చేయాలని ఆయన సూచించారు. పి గన్నవరం వద్ద అనుకోని సంఘటన జరిగి ఒకరు మరణించడం దురదృ ష్టకరమన్నారు. వరదల సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోకుండా ముందస్తుగా మే జూన్ మాసాలలో విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫా ర్మర్ల బలోపేతంపై దృష్టి పెట్టాలన్నారు అదే విధంగా కమ్యూనికేషన్ వ్యవస్థ పటిష్టతకు తగు చర్యలు గైకొనాలన్నారు. విలువైన భూములు నది కోతకు గురికాకుండా, గోదావరి ఏటిగట్టు శాశ్వత పటిష్టతకు ప్రభుత్వ పరంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు జి కేశవర్ధన్ రెడ్డి, జెవివి సత్యనారా యణ, ఎస్. సుధాసాగర్, డిఆర్‌డి ఏపిడిపి శివ శంకర్ ప్రసాద్ జిల్లా నీటి యజ మాన్య సంస్థ పిడి ఎస్ మధుసూదన్, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు తాసిల్దార్లు పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో నూతనంగా నియమితులైన
# ఇంచార్జ్ డైరెక్టర్‌లు బాధ్యతలు స్వీకరణ











**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** జెఎన్ యుకె యూనివర్శిటీలో నూతనంగా నియమితు లైన ఇన్చార్జి డైరెక్టర్లు ది.31.07.2024 బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇన్చార్జి డైరెక్టర్, అకడమిక్ ప్లానింగ్ (డిఏపి)గా బాధ్యతలు చేపట్టిన ప్రొ.బి. బాలకృష్ణ, ఇన్చార్జి డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్ (డిఇ)గా బాధ్యతలు చేపట్టిన ప్రొ.జి. పద్మజారాణి, ఫారన్ యూనివర్శిటీస్ రిలేషన్స్ (ఎఫ్ఆర్) ఇన్చార్జి డైరెక్టర్గా బాధ్యతలు చేపట్టిన ప్రొ. ఏ. స్వర్ణకుమారి, ఐక్యూఏసి ఇన్చార్జి డైరెక్టర్ ప్రొ.ఎంహెచ్ఎం.కృష్ణప్రసాద్, ఫార్మసీ కోర్సుల ఇన్చార్జి స్పెషల్ ఆఫీసర్ ప్రొ.కె.పద్మప్రియలను ఇన్చార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్. మురళీకృష్ణ, రెక్టార్ ప్రొ.కెవి.రమణ, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్, ఓఎస్డి ప్రొ.డి.కోటేశ్వర రావు, ఐఎసిటి డైరెక్టర్ ప్రొ.ఏ. గోపాలకృష్ణ, యూనివర్శిటీ అధికారులు, విభాగాధిపతులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్.మురళీకృష్ణ మాట్లాడుతూ ఇన్చార్జి డైరెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించిన ప్రొ.బి. బాలకృష్ణ, ప్రొ.జి.పద్మజారాణి, ప్రొ.ఏ.స్వర్ణకుమారి, ప్రొ.ఎంహెచ్ఎం. కృష్ణప్రసాద్, ప్రొ.కె.పద్మప్రి యలకు శుభాకాంక్షలు తెలియజేసి యూనివర్శిటీ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాల న్నారు. తమకు కేటాయించిన విభాగాలపై అవగాహన ఏర్పర్చుకుని తక్షణం చేపట్టాల్సిన కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.కెవి.రమణ, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్ర నాథ్, ఓఎసి ప్రొ.డి.కోటేశ్వరరావు, ఐఎస్ డైరెక్టర్ ప్రొ.ఏ. గోపాలకృష్ణ, డైరెక్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ చేసిన పోలీసు
# అధికారులకు సత్కారం

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పరిధిలో బుదవారం పదవి విరమణ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీసు విభాగం పనిచేసి పదవి విరమణ పొందిన ఎస్సై ఎండి. ఉస్మాన్ (ఎస్.బి), ఎస్సై వి. రాజకుమార్ (పి.సి.ఆర్), ఎస్సై ఎస్. సత్యనారాయణ (ఎస్.బి),ఉమెన్ ఏ ఎస్ ఐ జి.ఆర్. శాంతి దేవి (ట్రాఫిక్), ఏ ఎస్ ఐ డి. కోటేశ్వరరావు (నిడదవోలు), ఏ ఎస్ ఐ ఏ. శ్రీనివాసరావు (త్రీ టౌన్) వీరిని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎస్. ఆర్. రాజశేఖర్ రాజు మరియు అడిషనల్ ఎస్పీ( ఏ.ఆర్) ఎల్ చెంచిరెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ( అడ్మిన్) మాట్లాడుతూ వీరు పోలీస్ డిపార్ట్మెంట్ కు చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. వారి భావి జీవితం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో తులతూగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, హృదయపూర్వక పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసినారు. మరియు పదవి విరమణ పొందిన తర్వాత డిపార్ట్మెంట్ పరంగా ఏ అవసరం ఉన్నా సరే స్వయంగా వచ్చి జిల్లా ఎస్పీని కలవచ్చని భరోసా ఇచ్చినారు. ఈ పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఆర్.రఘురాం, ఇతర అసోసియేషన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది పదవీ విరమణ పొందిన అధికారుల యొక్క కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల లేక పంచాయతీ సిబ్బందా



**కాకినాడసిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆశా వర్కర్లా లేక పంచాయతీ సిబ్బందా అని ప్రతినెల పెన్షన్ పంపిణీ కూడా ఆశా వర్కర్ చేయాలని రెవెన్యూ సిబ్బంది ఒత్తిడి తీసుకొస్తున్నారు ఈ మేరకుఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నర్ల ఈశ్వరి చంద్రమల్ల పద్మ ఒక ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశా వర్కర్స్ నేషనల్ హెల్త్ మిషన్ స్కీములో మాతా సిస్ మరణాలు తగ్గించడం కోసం గర్భిణీ స్త్రీలను నమోదులు గర్భిణీ స్త్రీల విజిట్లు హాస్పటల్ డెలివరీ పిల్లల ఇమ్యునైజేషన్ వంటి కార్యక్రమాలు చేయడం కోసమని కేంద్రం ప్రవేశపెట్టిన స్కీమ్లో వర్కర్లుగా పనిచేస్తున్నారు కానీ ఇవన్నీ పక్కన పెట్టి ఆశా వర్కర్లకు 10,000 వేతనం ఇస్తున్నామని ప్రతి పనిని ఆశా వర్కర్ తో చేయించడం దారుణం అన్నారు రెవెన్యూ డిపార్ట్మెంట్ చేయించవలసిన పనిని కూడా ఆశా వర్కర్లతో పనిచేయించడం ఆశా వర్కర్ల మీద ఇతర డిపార్ట్మెంట్ అధికారులు పెత్తనం చేయడం తగదన్నారు ఆశా వర్కర్లతో పెన్షన్ పంపిణీ చేయడమేంటని ప్రశ్నించారు. ఇప్పటికే ఆశా వర్కర్లకు లెప్రసీ సర్వే మలేరియా సర్వే టిబి సర్వే ఎన్సీడీసీ సర్వే ఆయా డిపార్ట్మెంట్ల నుండి ఆశా వర్కర్లకు లెప్రసీస్ సంబంధించి పారితోషకాలు ఇవ్వాలి కానీ గత సంవత్సరం చేసిన సర్వేలకు కూడా పారితోషకాలు ఇవ్వని పరిస్థితి స్కూల్ హెల్త్ ఆసుపత్రులలో ఓపి డ్యూటీలు నైట్ డ్యూటీలు వరదలు వస్తే డ్యూటీలు వాటర్ ట్యాంకు క్లీనింగ్ లు పంచాయితీ సిబ్బంది చేయవలసిన పని అంతా కూడా ఆశా వర్కర్లతో పని చేయించడం ఏంటని ప్రశ్నించారు ఆశా వర్కర్ అంటే ఏరియాలో ఉండి ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు అందించాలి కానీ ఇటువంటి సంబంధం లేని పనులు చేయించడం విడ్డూరంగా ఉందన్నారు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఆశ వర్కర్లకు ఒరిగిందేమీ లేదన్నారు ఆశా వర్కర్లు చాలీచాలని జీతాలతో సతమతమవుతా ఉన్నారు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా కనీసం సర్వీస్ లో ఉండి మరణించిన ఆశ కార్యకర్తకు ఎలాంటి పరిహారం లేదు ఇప్పటికైనా ఆశా వర్కర్స్ యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వ ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాము ఈ సందర్భంగా కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులైన డాక్టర్ నరసింహ నాయక్‌కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శన భాగ్యాన్ని భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనాలను కల్పించాలి



**ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**కొత్తపేట ఆత్రేయపురం విశ్వంవాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధికెక్కిన కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలం వాడపల్లిలో వెలసిన కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శన భాగ్యాన్ని భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనాలను కల్పించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆలయ ఈవో డిసి భూపతి రాజు కిషోర్ కుమార్, స్థానిక నాయకులతో కలిసి గోశాల,వాహన పార్కింగ్ ప్రదేశం, క్యూ లైన్లు,అన్న సంతర్పణ ప్రాంతాలను పరిశీలించారు. అలాగే ఆలయంలో భక్తుల సౌకర్యార్థం చేపట్టి పలు అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బందితో విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం శ్రీవారిని దర్శించుకుని ఆశీర్వచనాలు పొందారు. ఎమ్మెల్యే వెంట ఆకుల రామకృష్ణ,ముదునూరి వెంకటరాజు,కరుటూరి నరసింహరావు,ముళ్ళపూడి భాస్కరరావు మరియు తదుతరులు పాల్గొన్నారు.

# డెకరేషన్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : మండపేట మండల శ్రీ శ్రీనివాస సప్లయర్స్ లైటింగ్ సౌండ్ డెకరేషన్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం బుదవారం నిర్వహించారు అధ్యక్షులు అద్దేపల్లి నాగరాము, ఉపాధ్యక్షుడు కాదా సురేష్, కార్యదర్శి మేడిశెట్టి వెంకట సాయిబాబు , సహకార్యదర్శి కందుల అన్వేష్ , కోశాధికారి చెల్లూరి కుమార స్వామి, సహకోసాధికారి వల్లెం తాతాజీ, గౌరవ సలహాదారు పెండ్యాల సత్యనారాయణ లను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యవర్గం సభ్యులు అన్ని మండలాల నుండి జిల్లాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు.

## ట్రాన్స్ కో ఏడిఈ సుధీర్ కుమార్ సేవలు ఆదర్శనీయ



కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్: ఏపీ ట్రాన్స్ కో లో 41 ఏళ్ల పాటు సర్వీస్ అందించిన కాకినాడ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కలవల జాన్ విక్టర్ సుధీర్ కుమార్ ఆదర్శనీయులని ట్రాన్స్ కో ఎస్ ఇ గిరిబాబు, ట్రాన్స్ కో మాజీ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ కొనియాడారు. కాకినాడ రమణయ్యపేటలోని ట్రాన్స్ కో కార్యాలయంలో డిఇఇ సుధీర్ కుమార్ పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రాన్స్ కో అధికారులు హాజరై సుధీర్ కుమార్ సేవలను కొనియాడారు. నాలుగు దశాబ్దాలుగా పనిచేసిన సుధీర్ కుమార్ నీతి నిజాయితీతో సంస్థ అభివృద్ధికి కృషి చేశారన్నారు. తోటి ఉద్యోగులతోను అధికారులతోను సత్సంబంధాలు కొనసాగిస్తూ రాష్ట్ర స్థాయిలో బెస్ట్ సర్వీస్ అవార్డు కూడా పొందారని అన్నారు. విధి నిర్వహణలో ఎటువంటి అలసత్వం లేకుండా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ తోటి ఉద్యోగులతో శభాష్ అనిపించుకోవడం సుధీర్ కుమార్ కే దక్కిందన్నారు. ఒకవైపు కుటుంబాన్ని మరోవైపు ఉద్యోగాన్ని సమాన దృష్టితో చూస్తూ ముందుకెళ్లడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఇఇ రహమతుల్లా, ఎం ఆర్ టి ఇఇ విజయకుమార్, టెలికం మాజీ ఎస్ ఇ పి చంద్రప్రసాద్, ఏపీఈపీడీసీఎల్ జాయింట్ సెక్రటరీ పైడిరాజు, కాకినాడ ట్రాన్స్కో శాఖ డిప్యూటీ ఇఇలు, ఏఈలు, సిబ్బంది, సుధీర్ కుమార్ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# 1 నుంచి ఎన్ఎంఇ లూథరన్ చర్చ్ వద్ద రిలే దీక్షలు

**- నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి..- పరిరక్షణ కమిటీ సభ్యులపై బైండోవర్ కేసులు ఎత్తేయాలి.**

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: రాజమహేంద్రవరం రూరల్ లోధవరేశ్వరం ఎన్ఎంఇ లూథరన్ చర్చి పరిరక్షణ కమిటీ సభ్యులపై పెట్టిన బైండోవర్ కేసులు ఎత్తివేయడంతో పాటు నిధుల దుర్వినియోగం చేసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 1వ తేదీ గురువారం నుంచి చర్చి ఎదురుగా రిలే నిరాహార దీక్షలు ప్రారంభిస్తున్నట్లు పరిరక్షణ కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో ఎం.ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ ఎఇఎల్‌సి మోడరేటర్ పరదేశి బాబు ఇచ్చిన ఉత్తర్వుల కారణంగానే తమ లూథరన్ సంఘంలో నిధుల దుర్వినియోగం కావడానికి అవకాశం కల్పించిందని ఆరోపించారు. తూర్పు గోదావరి జిల్లా సినడ్ బిషప్ ఇచ్చిన ఉత్తర్వులను పట్టించుకోకుండా తహశీల్దార్, పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాస్టర్ సరళ్ల అనిల్‌కిరణ్, జక్కుల ప్రవీణ్ చర్చి నిధులను, సభ్యులు ఇస్తున్న కానుకను దారిమళ్లిస్తున్నారన్నారు. వారు చెప్పిన లెక్కల ప్రకారం చర్చికి నెలకు 3 లక్షల 50 వేలు ఆదాయం వస్తోందని, దానిలో లక్షా 50 వేలు ఖర్చులు పోగా మిగిలిన రెండు లక్షల చొప్పున ఇప్పటివరకు



అనిల్‌కిరణ్, జక్కుల ప్రవీణ్‌లు సుమారు 84 లక్షల రూపాయలు దుర్వినియోగం చేసినట్లుగా లెక్క తేలిందన్నారు. సినడ్ ఇచ్చిన ఉత్తర్వుల కాపీతో పాటు అన్ని వివరాలను జిల్లా కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేసామని, కలెక్టర్ ఆదేశాల మేరకు దానిపై మైనార్టీ వెల్ఫేర్ అధికారులు విచారణ జరుపుతున్నారని తెలిపారు. దీనిపై తాము కోర్టును ఆశ్రయించామని, ఎఇఎల్‌సి రాజ్యాంగం ప్రకారం మోడరేటర్ ఇచ్చిన ఉత్తర్వులు చెల్లవని, తమకు ఉన్న రాజ్యాంగం ప్రకారం అడ్‌హక్ కమిటీ ట్రెజరర్ నిధులు డ్రా చేయడానికి వీల్లేదని స్పష్టం చేసారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు ఇరు వర్గాలను శాంతింప చేయాల్సి ఉండగా చర్చి పరిరక్షణ కమిటీ సభ్యుల పై అక్రమ కేసులు పెట్టి బైండోవర్ చేస్తున్నారని, పాస్టర్ జి.కిరణ్‌బాబుని విధులు నిర్వర్తించకుండా అడ్డుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. వారు చేసిన అక్రమాలు నిరూపిస్తే రాజీనామా చేసి వెళ్లిపోతానని ట్రెజరర్‌గా చెలామణి అవుతున్న ప్రవీణ్ సవాల్ చేసారని, మరీ జరిగిన నిధుల దుర్వినియోగంపై ఆయన ఏం సమాధానం చెబుతారని నిలదీసారు. నిరూపిస్తే 10 రెట్లు ఇస్తామని ప్రవీణ్ చెబుతున్నారని, దుర్వినియోగం చేసిన సొమ్ము తిరిగి చెల్లించి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. తూర్పు గోదావరి జిల్లా సినడ్ బిషప్ జిల్లా కలెక్టర్ వద్దకు వచ్చి పాస్టర్‌గా కిరణ్‌బాబుని నియమిస్తూ తానే ఉత్తర్వులు ఇచ్చినట్లుగా తెలియచేయాలని కోరారు. నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకుని, తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలోని చాలా లూథరన్ సంఘాల్లో పరదేశి బాబు బాధితులు ఉన్నారని వారంతా తమకు సంఘీభావం తెలపాలని కోరారు. సమావేశంలో సభ్యులు దేవ ఏసేపు, తొర్లపాటి విజయవర్ధన్, రవీంద్ర,నేతల డాన్ సైమన్, రవీంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువులో చక్కగా రాణించాలి- బత్తుల

**- కోరుకొండలో త్వరలో డిగ్రీ కళాశాల.**



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: విద్యార్థిని విద్యార్థులు చదువుల్లో చక్కగా రాణించి ఉన్నత శిఖరాలు అధిరోధించాలని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. బుధవారం కోరుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఐ శారద ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనీస్తుందని, విద్యను మించిన ధనం లేదని చదువుల్లో చక్కగా రాణించి బంగారు భవిష్యత్తుకు నాంది పలకాలన్నారు. త్వరలో కోరుకొండలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు తీవ్రంగా కృషి చేస్తున్నామన్నారు. విద్యకు సంబంధించి ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్రి లక్ష్మీ సరోజ గణేష్, ఇన్చార్జి ప్రిన్సిపల్ రామచంద్రరావు, ఎన్డీఏ నాయకులు రొంగల శ్రీనివాస్, కటకం చలం, తెలగంశెట్టి శ్రీనివాస్, అడ్డాల శ్రీనివాస్, డాక్టర్ అడపా శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఓకి ఘన సత్కారం...



అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :అల్లవరం మండలం కోమరిగిరిపట్నం గ్రామ రెవిన్యూ అధికారి పెనుమాల వెంకటేశ్వరరావు బుధవారం పదవీ విరమణ సందర్బంగా అల్లవరం తహసీల్దార్ కార్యాలయం వద్ద వి ఆర్ ఓ లు,రైతులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. వి ఆర్ ఏ గా బాధ్యతలు స్వీకరించి వి ఆర్ ఓ గా పదోన్నతి పొంది 38 సంవత్సరాలు విధులు నిర్వహించారు. విధుల్లో అంకిత భావం తో పని చేసి ప్రజలకు, రైతులకు, ఎటువంటి విబేదాలు లేకుండా విధులు నిర్వహించి ప్రజలు మన్నలను పొందారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ సునీల్ కుమార్, రిటైర్డ్ తహసీల్దార్ పాము సుబ్బారావు, వడ్డి సత్యవతి, అప్పారావు, సర్పంచ్ రాకాపు విజయలక్ష్మి, దాట్ల గోపిరాజు, మాజీ ఏ ఎమ్ సి ఛైర్మన్ గుణిశెట్టి చినబాబు, రిటైర్డ్ ఆర్ ఐ సూరిబాబు, ఎంపీటీసీ పెచ్చేట్టి వెంకటేశ్వర్లు,ఆర్ ఐ దుర్గ శ్రీనివాస్, కడలి రామకృష్ణ,గుర్రం ఏసుబాబు,కొమ్మూరి సత్తిబాబు, మెట్ల బాబీ,నిమ్మకాయల శేఖర్, ఆకుల మధు, వి ఆర్ ఓ లు, రైతులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కంబాల ఆధ్వర్యంలో 48 మంది విజేతలకు బంగారు వరలక్ష్మి రూపులు.

**- మహిళలతోనే హైందవ చైతన్యానికి శ్రీకారం.**

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మక నిర్వహించిన బంగారు వరలక్ష్మి-2 రూపుల పంపిణీ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. బుధవారం కోరుకొండ శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మండపంలో నిర్వహించిన డ్రాలో సుమారు 48 మంది విజేతలకు గ్రామ బంగారం రూపులను కంబాల శ్రీనివాసరావు పద్మావతి దంపతులకు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రంపచోడవరం గోకవరం కోరుకొండ జగ్గంపేట తదితర మండలాలలో బంగారు వరలక్ష్మి రూపుల పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా సాగుతుందన్నారు. హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా గోకవరం దేవిచౌక్ లో కొలువైన అమ్మవారికి సుమారు 20 లక్షల విలువైన నవరత్న వజ్ర కిరీటం దసరాకి అందజేస్తామన్నారు. అదేవిధంగా గోకవరంలో అతి పురాతనమైన సత్యనారాయణ స్వామి ఆలయ గోపురాన్ని సుమారు 40 లక్షల రూపాయలతో సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతున్నామన్నారు. గోకవరంలో ప్రతి మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, పాలు రొట్టెలు పండ్లు పంపిణీ చేస్తున్నామన్నారు. అందులకు కాకినాడ "శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి" ద్వారా ఉచిత పరీక్షలు అవసరమైనవారికి



శాస్త్ర చికిత్సలు ఉచిత కళ్ళజోళ్ళు అందిస్తున్నామన్నారు. మూడు సంవత్సరాల నుండి 18 సంవత్సరాల యువతీ యువకులకు "కళాభారతికి వందనం" కార్యక్రమం ద్వారా సంగీతం కూచిపూడి నృత్యం వంటి భారతీయ సంస్కృతి సంప్రదాయాలను అలవర్చున్నామన్నారు. అదేవిధంగా మహిళలకు పసుపు కుంకుమ, కాళ్లకు చుట్లు, గోమూత్రం, గోవుపేడలతో మానవుడి ఆరోగ్యం ఏ విధంగా ముడిపడి ఉందో సవివరంగా వివరించారు. హిందువులందరూ హిందూ ధర్మ పరిరక్షణకు నడుంబించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి తమ్మన్న దొర, ఇనకోటి దొరబాబు, తామర్ల రాంబాబు, మామిడి అయ్యప్ప, కటకం చలం, కర్రి లక్ష్మీ సరోజ గణేష్, సత్తి వెంకటరెడ్డి, జగన్నాథ శర్మ, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు

## కాకినాడ ప్రజలను వెంటాడుతున్న సమస్యలు.

...కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్ కేంద్ర ప్రభుత్వం కాకినాడ నగరాన్ని 2016లో స్మార్ట్ సిటీ గా ప్రకటించి నగర సమగ్ర అభివృద్ధికి, ప్రజల జీవన స్థితిగతుల మెరుగుదలకు కొట్లాది రూపాయలు కేటాయించినప్పటికీ ప్రధాన సమస్యలు కాకినాడ స్మార్ట్ సిటీ ప్రజలను ఇప్పటికీ వేధిస్తూనే ఉన్నాయని బిజెపి ఆరోపించింది. సానిటరీ పనిముట్లు కొనేందుకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులు వాడాల్సిన దుస్థితిలో నేడు మున్సిపాలిటీ ఉంది అంటే మున్సిపల్ కార్పొరేషన్ దివాలా తీసినట్టుగానే ప్రజలు భావిస్తున్నారని బిజెపి తీవ్రంగా ఆరోపించింది.2019-2024 మధ్య కాలంలో కాకినాడ మున్సిపాలిటీ మరియు స్మార్ట్ సిటీ నిధులు తీవ్రంగా దుర్వినియోగం అయ్యాయని బిజెపి తీవ్రంగా ధ్వజమెత్తింది.బిజెపి కాకినాడ నగర్ కన్వీనర్ గట్టి సత్యనారాయణ నేతృత్వంలో దువ్వూరి సుబ్రహ్మణ్యం ,గరిమెళ్ళ శర్మ, గోడి సత్యవతి, బొక్క వెంకటరమణ తదితరులతో కూడిన ప్రతినిధి బృందం కాకినాడ మున్సిపల్ కమిషనర్ ను కలిసి వినతి పత్రం సమర్పించింది. గత ఐదు సంవత్సరాల కాలంలో అధికార యంత్రాంగంలో, రాజకీయ నాయకత్వంలో పెరిగిన అవినీతి, కొరవడిన ముందుచూపు ఈ పరిస్థితులు కు కారణమని బిజెపి ఈ వినతి పత్రంలో పేర్కొంది. కాకినాడ నగరంలో సుమారు 100 కోట్ల రూపాయలు స్మార్ట్ సిటీ నిధులు ఖర్చు చేసి కమాండ్ కంట్రోల్ సిస్టమును ఏర్పాటు చేయడం జరిగిందని, సుమారు 350 సీసీ కెమెరాలు, గ్లోబల్ పొజిషన్ సిస్టం, పబ్లిక్ అనౌన్స్మెంట్ సిస్టం పనిచేసేందుకు కీలకమైన ఈ కమాండ్ కంట్రోల్ సిస్టం గత మూడు సంవత్సరాలుగా పనిచేయటం లేదని బిజెపి కమిషనర్ దృష్టికి తీసుకువచ్చింది .పోలీసులకు నేర పరిశోధన, నేర నియంత్రణలో కీలకమైన సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో నగరంలో చైన్ స్నాచింగ్ వంటి నేరాలు తీవ్రంగా పెరిగినప్పటికీ నేరస్తులను గుర్తించి శిక్షించడంలో పోలీసు యంత్రాంగం ఘోరంగా వైఫల్యం చెందు తోందని బిజెపి తీవ్రంగా ఆరోపించింది. దురదృష్టవశాత్తు పోలీసుల ఆధీనంలో ఉన్న సీసీ కెమెరాలు కూడా నగరంలో పనిచేయడం లేదని బిజెపి పేర్కొందికాకినాడలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, నగరంలోని శివారు ప్రాంతాల్లోనే కాకుండా నగర నడిబొడ్డున కూడా మంచినీటి ఎద్దడి కనిపిస్తుందని, వేసవిలోన కాకుండా అన్ని కాలాల్లోనూ ఈ త్రాగునీటి ఎద్దడి నగరంలో గమనించవచ్చని బిజెపి కమిషనర్ దృష్టికి తీసుకువచ్చింది. దశాబ్దాల క్రితం నిర్మాణం చేసిన ఓవర్ హెడ్



వాటర్ ట్యాంకులను నిరుపయోగంగా ఉంచివేశారని అందుకు గాంధీనగర్ బాలభవన్ లో ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ ఒక ఉదాహరణని, స్థానిక ప్రతాప నగర్ లో సుమారు నాలుగు దశాబ్దాల క్రితం నిర్మాణం చేసిన ప్రతాప్ నగర్ లోని ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ కూడా లీకులతో సతమతమవుతుందని బిజెపి కమిషనర్ దృష్టికి తీసుకువచ్చింది.నగరంలో పారిశుద్ధ్యం అంతంతమాత్రంగా ఉందని, ప్రస్తుతం డివిజన్ కు 15 మంది ఉన్న ఔట్సోర్సింగ్ సానిటరీ సిబ్బంది సరిపోవటం లేదని బిజెపి అభిప్రాయపడింది .నగరంలో 15 మంది ఉండవలసిన శానిటరీ ఇన్స్పెక్టర్ల సంఖ్య ప్రస్తుతం 8 కి పడిపోయిందని ,త్వరలో మరో ఇద్దరు రిటైర్ కానుండటం తో ఈ సంఖ్య 6 చేరుకోనున్నదని, దీనితో భవిష్యత్తులో పారిశుద్ధ్యం మరింత దుర్భరంగా మారనున్నదని బిజెపి ఆందోళన వ్యక్తం చేసింది. అదేవిధంగా చెత్త రవాణా కు ప్రస్తుతం నగరంలో 15 ట్రాక్టర్లు తిరుగుతుండగా ఈ సంఖ్య అవసరాలను తీర్చలేక పోతుందని బిజెపి కమిషనర్ కు తెలియజేసింది. గ్రామ సచివాలయ సెక్రటరీల సేవలను కూడా నగర కార్పొరేషన్ సక్రమంగా వినియోగించుకోలేకపోతుందని బిజెపి అభిప్రాయపడింది.నగరంలో 2014- 2019 మధ్య టిడికో పథకం కింద 2056 ఇళ్లను నిర్మించగా అందులో 2019-20 24 మధ్య కేవలం 1000 ఇళ్లను మాత్రమే లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని, మిగిలినవి ఇప్పటికీ పంపిణీ చేయాల్సి ఉందని బిజెపి కమిషనర్ దృష్టికి తీసుకువచ్చింది .స్థానిక పరలోపేటలో టీ డ్కో ఇల్లు నిర్మాణం చేసిన ప్రాంతంలో ఇప్పటికీ రోడ్లు, వీధిలైట్లు, మంచినీటి సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు లేవని బిజెపి కమిషనర్ కు విన్నవించింది. తక్షణం నగరంలో సంవత్సరాలుగా పాతుకుపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని బిజెపి ఆ వినతి పత్రంలో కమిషనర్ను కోరింది.ఈ బృందంలో మండల అధ్యక్షులు చెక్క రమేష్, పానకాల రామకృష్ణ, బర్రె శ్రీను, గోడి వెంకట్, సంఘాని సత్యం , కందాల రవి తదితరులు ఉన్నారు

## ఘనంగా ఏం.ఎస్.ఆర్ 23వ వర్ధంతి ఘన నివాళి




రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:స్వర్గీయ మేడపాటి సీతారామ రెడ్డి 23వ వర్ధంతి సందర్భంగా కుమారుడు మేడపాటి అనిల్ రెడ్డి,కోడలు మాజీ ఏపీ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ మేడపాటీ షర్మిళ రెడ్డి స్థానిక కంబాల చెరువు ఎమ్మెస్సార్ హైటెక్ బస్టాండ్ వద్ద ఏం ఎస్ ఆర్ ఫాలోవర్స్ మరియు ఏం ఎస్ ఆర్ హైటెక్ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో వారి కుటుంబసభ్యులు,బంధువులు, స్నేహితులు, స్టాఫ్,అభిమానులు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళుు అర్పించారు.

## స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ ఎన్నికలను సక్రమంగా ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహించాలి

కొత్తపేట ఆత్రేయపురం జూలై 31. విశ్వం వాయిస్ న్యూస్.ఆత్రేయపురం మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలకు ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసిందని మండల విద్యాశాఖాధికారులు 1%ం%2 పి. వరప్రసాదరావు,పాఛ్చా సాహెబ్ అన్నారు.ప్రభుత్వం విడుదల చేసిన పాఠశాల యాజమాన్య కమిటీ షెడ్యూల్ 1) 01-08-2024 ఉదయం 10:గం.కు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో యస్ ఎం సి సభ్యులు,ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల.2) మధ్యాహ్నం 2:గం కు పాఠశాలల నోటీసు బోర్డులో ఓటర్ లిస్ట్ ప్రదర్శన. 3)05-08-2024 ఓటర్ల లిస్టులో అభ్యంతరాలు స్వీకరణ మరియు ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరణ ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 1:00.ఓటర్ల లిస్టు ఫైనలైజ్ మరియు నోటీసు బోర్డ్ లో ప్రదర్శన మధ్యాహ్నం 3:00 నుండి 4:00.4)08- 08-2024 ఉదయం 7:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు పాఠశాల యాజమాన్య కమిటీలకు యస్ ఎం సి ఎన్నికల నిర్వహణ మరియు సభ్యుల ఎన్నిక.మధ్యాహ్నం 1:30 నకు ఛైర్మన్ %ం% వైస్ ఛైర్మన్ ఎన్నిక. మధ్యాహ్నం 2:00 నకు ఎన్నికైన సభ్యులు, ఛైర్మన్,%ం% వైస్ ఛైర్మన్ల ప్రమాణం. మధ్యాహ్నం 3:00 నుండి 3:30 వరకు మొదటి పాఠశాల నిర్వహణ కమిటీ తొలి సమావేశం నిర్వహణ.పేరెంట్స్ కమిటీ' పేరు బదులుగా పాఠశాల నిర్వహణ కమిటీ ( స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) అని వాడవలెను. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ ఉత్తర్వులను, నిబంధనలను అనుసరించి అన్ని పాఠశాలల్లో స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ ఎన్నికలను సక్రమంగా, ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహించాలని వారు కోరారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో నాయకులందరూ పాల్గొనాలి



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజ కవర్గంలో తెలు గుదేశం పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి ఆదేశానుసారం ది వి 2024-ఆగస్టు-01 (గురువారం) రాజానగరం నియోజవర్గానికి సంబంధించిన గ్రామాల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, గ్రామ సర్పంచులు మరియు నాయకులు , కార్యకర్తలు అందరూ పాల్గొని ప్రజలకు ఇబ్బంది కలుగుకుండా విజయవంతం చేయవలసిందిగా కోరిన బొడ్డు వెంకటరమణ చౌదరి.

# ఇంటింటికీ సురక్షిత మంచి నీరు సరఫరా

**ప్రజల ఆరోగ్యం మా కూటమి బాధ్యత**
**వరదల నేపధ్యంలో మరింతగా నీటి శుద్ధి చేస్తున్నాం**
**1వ తేదీ ఉదయం 5వ గంట నుంచే పెన్షన్లు పంపిణీ**
**హెడ్ వాటర్ వర్క్స్ పరిశీలనలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:నగర ప్రజలకు శుద్ధి చేసిన త్రాగునీటిని ఇంటింటికి నగరపాలక సరఫరా చేస్తున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక గోదావరి గట్టున ఉన్న హెడ్ వాటర్ వర్క్స్ ను ఆయన కూటమి నాయకులు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టిఎన్‌టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు, నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, జనసేన పార్టీ రాజమండ్రి ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు బొమ్ముల దత్తు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి, నగరపాలక సంస్థ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ప్రజలకు తాగునీటి సరఫరా విషయంలో ఎటువంటి సమస్యలు ఉత్పన్నమైన వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పుష్కరాలరేవు వద్ద ఉన్న హెడ్ వాటర్ వర్క్స్ వద్ద గోదావరి జలాలను తీసుకొని ప్యూరిఫైడ్ చేసి నగరపాలక సంస్థ నగర ప్రజలకు శుద్ధి చేసిన తాగునీటిని అందిస్తుందన్నారు. నగర ప్రజలకు త్రాగునీటి సరఫరా చేసే అంశంలో పైప్ లైన్ మరమ్మతులు వంటి ఎటువంటి లోపాలు ఉన్న ముందుగానే ప్రజలకు తెలియజేయాలని ఆ విధంగా హెడ్ వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ కు శాసనసభ్యులు సూచించారు. ఎన్డీఏ కూటమి ప్రజా ఆరోగ్య పట్ల శ్రద్ధ వహిస్తున్నామని, ఆరోగ్యవంతమైన రాజమహేంద్రవరానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా త్రాగునీటిని రెండు పూటలా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో ఎటువంటి అలసత్వానికి తావు లేకుండా అధికారులు వారికి కేటాయించిన విధులను అప్రమత్తంగా నిర్వహించాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలం అయినందున ప్రజలందరూ త్రాగునీటిని తీసుకునే సమయంలో కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని కోరారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రేపు ఆగస్టు 1వ తేదీ ఉదయం 5వ గంట నుంచే ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. ఒక్క రోజులోనే నూరు శాతం పెన్షన్లు అందించే విధంగా అధికారులు చర్యలు చేపట్టారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కూడా ప్రవేశ పెట్టలేని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లను ఒకటవ తేదీ ఉదయం 5 గంటల నుంచి లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. ఆగస్టు 15వ తేదీ నుండి పేదవాని ఆకలి తీర్చే విధంగా కేవలంరు. 5/- లకే భోజనం అందించే విధంగా అన్నా క్యాంటీన్ ను ప్రారంభించుకోనున్నామన్నారు. రాజమహేంద్రవరం తొలి దశలో మూడు సెంటర్లు ఏర్పాటు చేసుకోనున్నామని, ఇప్పటికే ఈ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా మలి విడతలో మరో రెండు కేంద్రాల్లో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ఈ మేరకు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ గారు కూడా నూతనంగా ఏర్పాటు చేసే మరో రెండు అన్నా ఏర్పాటుకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. వివిధ పనుల నిమిత్తం ప్రజలు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి నిరంతరం రాజమండ్రి వస్తుంటారని ఆ సమయంలో క్యాంటీన్లో కేవలం రు. 5/- లకే వారికి నాణ్యమైన భోజనాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. అదేవిధంగా త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని పేర్కొన్నారు. రాజమహేంద్రవరం నగరం విస్తీర్ణం పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని బ్రిటిష్ కాలం నాటి పైప్ లైన్లు స్థానములో నూతన పైపులైన్లు ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. ప్రజల యొక్క ఆరోగ్య భద్రతను కల్పించే దిశగా ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ మేరకు నగరపాలక సంస్థ అధికారులతో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే లాలాచెరువు వాంబే కాలనీలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి నూతన పైపులైను నిర్మాణానికి శంకుస్థాపన కూడా చేసుకోవడం జరిగిందన్నారు. త్రాగునీటి పైపులైన్ నిర్మాణానికి ప్రభుత్వ అధిక ప్రాధాన్యకరిస్తున్నామని,



చేపట్టిన వర్కులు పెండిరగు లేకుండా పూర్తిచేస్తామన్నారు. అవినీతికి తావు లేకుండా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గతంలో ఎవరైనా అవినీతి చేసినట్లు రుజువైతే చట్టం తన పని తాను చేసుకు పోతుందన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఏ కార్యక్రమములోనైనా అవినీతి జరిగినా, అధికారులు అలసత్వం వహించిన ఉపేక్షించేది లేదని అటువంటి వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు వెల్లడిరచారు. చందా సత్రం మాజీ చైర్మన్ యిన్నమూరి దీపు, బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, కూటమి నాయకులు శెట్టి జగదీష్, మాటూరి సిద్ధు, నల్లం శ్రీను, పెంటపాటి సుభాష్, తురకల నిర్మల, రాయి అప్పన్న బాబు, లీలా, మహబూబ్ ఖాన్, చాపల చిన్నరాజు, కిలపర్తి నాగభూషణం, అడబాల రామకృష్ణ, కందికొండ రమేష్, నగరపాలక సంస్థ ఎస్ఈ జి. పాండురంగారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.కె మదర్సా అలీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. చంద్రశేఖర్, ఏఈ కే శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కార్యాలయంలో అధికారులతో నెల వారి నేర సమీక్ష సమావేశం

### జిల్లా ఎస్పీ.విక్రాంత్ పాటిల్,

కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా పోలీస్ కార్యాలయం లో కాకినాడ, పెద్దాపురం సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐలతో నేర సమీక్ష సమావేశంను జిల్లా పోలీస్ కార్యాలయం లో గల సమావేశ మందిరం లో జిల్లా ఎస్పీ నిర్వహించినారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మహిళలు, పోస్కో చట్టం, గంజాయి అక్రమ రవాణా కేసులపై ప్రత్యేక శ్రద్ధను వహించి, ముద్దాయిలను త్వరితగతిన అరెస్ట్ చేసి దర్యాప్తును సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.మైనర్ ఆడపిల్లలు, మహిళల విషయాలలో చాలా జాగ్రత్త వహిస్తూ, వారి





సమస్యలపై సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు.రౌడీ షీటర్ ల యొక్క కదలిక లపై గట్టి నిఘా ఉంచాలని సూచించారు.ప్రతి సోమవారం నిర్వహించే పబ్లిక్ గ్రీవెన్స్ ద్వారా జిల్లా కేంద్రానికి రాబడిన ఫిర్యాదులపై వెంటనే విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో దుకాణ సముదాయాలు, దేవాలయాలు, అపార్ట్మెంట్లు సముదాయాల సీసీటీవీ లను ప్రతి ఒక్క పోలీసు అధికారి పర్యవేక్షించాలని సూచించారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే బాదితుల పట్ల అధికారులు మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, ఎవరైనా అధికారులు అవినీతికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు.ఈ నేర సమీక్ష సమావేశంనందు జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ ఎం.జే.వి. భాస్కర రావు, సెబ్ అదనపు ఎస్పి శ్రీలక్ష్మి, డిఎస్పిలు, సీఐలు, ఎస్సైలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## ఉద్యోగ విరమణ ఘనంగా సత్కరించిన
# జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘ ఉద్యోగ విధులు నిర్వహించి 31.07.2024 వ తేదీకి రిటైర్ అయిన ఇద్దరు ఎస్.ఐలు మరియు ముగ్గురు ఎ.ఎస్.ఐ లు ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఆత్మీయ సత్కారం చేసి అభినందించారు.జిల్లా ఎస్పీ ప్రభుత్వం నుండి రావాల్సిన ఉద్యోగ విరమణ ప్రయోజనాలను అతి త్వరగా ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలనా అధికారి ని ఆదేశించారు పదవీ విరమణ చేసిన అధికారుల భవిష్యత్తు జీవితం ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాలతో, ఐశ్వర్య ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో చిరకాలం జీవించాలని ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఎస్పీ తో అడిషనల్ ఎస్పీ పరిపాలన ఎంజేవి భాస్కర రావు, అడిషనల్ ఎస్పీ సెబ్ శ్రీలక్ష్మి, పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు ఉద్యోగ విరమణ చేసిన సిబ్బంది కుటుంబ సభ్యులు వున్నారు

## డెకరేషన్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



మండపేట టౌన్....విశ్వం వాయిస్ న్యూస్:-మండపేట మండల శ్రీ శ్రీనివాస సప్లయర్స్ లైటింగ్ సౌండ్ డెకరేషన్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం బుదవారం నిర్వహించారు అధ్యక్షులు అద్దేపల్లి నాగరాము, ఉపాధ్యక్షుడు కాదా సురేష్, కార్యదర్శి మేడిశెట్టి వెంకట సాయిబాబు , సహకార్యదర్శి కందుల అన్వేష్ , కోశాధికారి చెల్లూరి కుమార స్వామి, సహకోసాధికారి వల్లెం తాతాజీ, గౌరవ సలహాదారు పెండ్యాల సత్యనారాయణ లను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యవర్గం సభ్యులు అన్ని మండలాల నుండి జిల్లాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

.కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్ తేదీ అనగా శుక్రవారం ఉదయం 10.00 గం. నుండి మధ్యాహ్నం 12.00 గం. ల వరకు 33/11%ఖు% అన్నమ్మఘాటి విద్యుత్ ఉపకేంద్రము నందు వార్షిక మరమ్మత్తుల నిమిత్తము విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడును. కావున అన్నమ్మఘాటి విద్యుత్ ఉపకేంద్రము పరిధిలో గల నరసింహరోడ్, శివాలయం వీధి, తారకరామనగర్, ఘాటీ సెంటర్, కొవ్వూరు రోడ్, సుందర్ నగర్, పప్పుల మిల్ ఏరియా, రిక్షాల పేట, పరదేశమ్మ పేట, ప్రసాదరావు నగర్, సత్యదేవి నగర్, ముగ్గు పేట, రెల్లి పేట, బాపూజీ నగర్, పద్మనాభ నగర్, మేకానారాయణమ్మ తోట, కాపుల వీధి, మున్సిఫ్ జంక్షన్, కొవ్వూరు, డి-మార్ట్, శుభం కౌంటీ, తూరంగి ఏరియాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడునని విద్యుత్ శాఖ కాకినాడ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.ప్రసాద్ తెలిపియున్నారు. దీనికి విద్యుత్ వినియోగదారులందరూ సహకరించవలసినదిగా ఆయన కోరారు.



## డొక్కా సీతమ్మ మధ్యాహ్న
# బోజన పథకం ప్రారంభం..



అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ బుధవారం జనుపల్లి ప్రాధమిక పాఠశాలలో గాణాల వెంకటేశ్వరావు , ఎంపీటీసీ పొలిశెట్టి చిన్ని, వార్డు మెంబెర్ కర్రీ లక్ష్మిదుర్గగారి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎస్ . కె.వై ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్లా అజయ్ అడపా ప్రకాష్ మరియు ఫౌండేషన్ సభ్యులు హాజరయ్యారు. ఫౌండేషన్ తరపున పాఠశాలలో డొక్కాసీతమ్మ మధ్యాహ్నభోజన పథకం కొరకు తొమ్మిదివేల రూపాయలతో 30 స్టీలు కంచాలు, మిక్సీ మరియు కుక్కర్లు అందచేశారు. విద్యార్థులకొరకు భవిష్యత్తులో మరింత తోడ్పాటుని అందిస్తామని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, తల్లితండ్రులు ఫౌండయేషన్ సేవలను అభినందిస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. సర్పంచ్, ఎంపీటీసీ. మెంబర్. పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పొలిశెట్టి ఏసు రత్నం విద్యార్థులకు మిఠాయిలు, స్నాక్స్ పంచిపెట్టారు.

# కొత్తపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వంలో నమోదు

.కొత్తపేట నియోజకవర్గం కొత్తపేట జూలై 31. విశ్వం వాయిస్ న్యూస్.24 వేలకు చేరిన జనసేన సభ్యత్వాలు30 వేల వైపు అడుగులుకొత్తపేట నియోజక వర్గంలో జనసేన పార్టీ రికార్డు స్థాయిలో క్రియోశీలక సభ్యత్వాల నమోదు చేసి రికార్డు సృష్టించింది.నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు వాలంటీర్లను సమన్వయ పరుస్తూ నియోజకవర్గంలో ఇప్పటివరకు 24 క్రియోశీలక సభ్యత్వాలు నమోదు చేసి రికార్డు సృష్టించింది.ఆగస్టు 5 వరకు సభ్యత్వ



### ఐదు నాటికి 30000 మార్కు బండారు శ్రీనివాస్ రికార్డ్

నమోదు కార్యక్రమం కొనసాగుతుండటంతో 30 వేల క్రియాశీలక సభ్యత్వాలు వైపు అడుగులు వేస్తుంది.గత ఏడాది 13 వేల సభ్యత్వాలు నమోదు చేసి బండారు శ్రీనివాస్ తన ప్రత్యేకతను చాటుకున్నారు. అయితే ఈసారి మరింత బలోపేతం దిశగా జనసేన పార్టీ బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నడుస్తుందని చెప్పడానికి క్రియోశీలక సభ్యత్వాల నమోదు ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చునని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.గత ఏడాది నమోదు చేసుకున్న 12 మంది ప్రమాదశాస్తు మృతి చెందితే వారికి 60 లక్షల రూపాయలు అలాగే వివిధ ప్రమాదాలలో 24 మంది గాయపడితే వారికి రూ.7,19,483లు అందించడం జరిగింది.దీంతో కొత్తపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వంలో నమోదు దాదాపు రెట్టింపు కాగా వచ్చేనెల ఐదు నాటికి 30000 మార్కు దాటచ్చుని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి అని తెలియజేశారు.

## ఘనంగా పురోహిత బ్రాహ్మణ సమాఖ్య ప్రమాణ స్వీకారం..



అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమం బుధవారం విశాఖపట్నం శిల్పారామంలో ఘనంగా నిర్వహించారు.కోనసీమ జిల్లా కమిటీలో అధ్యక్షునిగా చెరుకుపల్లి గణేష్, కార్యదర్శిగా కడియాల మణికంఠ శర్మ , కోశాధికారిగా పెద్దింటి విశ్వనాథ శాస్త్రి , కార్యనిర్వాహక అధ్యక్షునిగా ఉపద్రష్ట విజయ ఆదిత్య శర్మ, కార్యనిర్వాహక కార్యదర్శిగా గోవింద వర్జుల దుర్గా భాస్కర నాగేంద్ర శర్మ ప్రమాణస్వీకారం చేశారు. అధికార ప్రతినిధిగా కోనసీమ జిల్లా మురమళ్ల గ్రామానికి చెందిన నాగాభట్ల రవి శర్మ మూడవసారి నియమితులయ్యారు. పౌరహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా ప్రభుత్వం గుర్తించాలి అనే లక్ష్యంతో 2020 సంవత్సరంలో సమాఖ్య ఏర్పడిందని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమలాపురానికి చెందిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ పురోహిత సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బల్లమూడి దివాకర్ శాస్త్రి, ఆకొండి పవన్ పట్టణ ప్రముఖులు సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

# ప్రతి పాఠశాల నుండి ఇన్స్పైర్ నామినేషన్లు నమోదు చేయ్యాలి

### -పి.రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి

కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్ బుధవారం కాకినాడ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఇన్స్పైర్ నామినేషన్స్ సంబంధించిన గోడ పత్రికను జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్..ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల నుండి తప్పనిసరిగా నామినేషన్స్ పంపించాలని తెలిపారు. ఈ నామినేషన్ ప్రక్రియ జులై 1 నుండి ప్రారంభమైందని సెప్టెంబర్ 15 న ముగుస్తుందని తెలియజేశారు. ఈ సంవత్సరం 2024 కి సంబంధించి కొత్త జిల్లాల ప్రాతిపదికన నామినేషన్స్ స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఉన్నత పాఠశాల నుంచి 5 నామినేషన్ల చొప్పున ప్రాథమిక ఉన్నత పాఠశాల నుంచి ఆరవ తరగతి వరకు గరిష్ట పై తరగతి వరకు ఎన్ని తరగతులు ఉంటే అన్ని నామినేషన్స్ సమర్పించాలని తెలియజేశారు. జిల్లా సైన్స్ అధికారి ఎం.శ్రీనివాస్ వినిల్ మాట్లడుతు ఇన్స్పైర్ మనక్ యాప్ ద్వారా నామినేషన్స్ చాలా సులభంగా సమర్పించవచ్చుని పిలుపునిచ్చారు. మన జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో నామినేషన్ నమోదు చేయాలని తెలిపారు. నామినేషన్ సమర్పించదలచిన వారు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరణ కనీసం వంద పదాలు కలిగి



ఉండాలని, విద్యార్థి ఫోటో ప్రాజెక్ట్ ఫ్లో చార్ట్ వీలైతే వీడియో ఉండాలి. సరైన ఫోన్ నెంబర్ ఇమెయిల్ ఐడి కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థి యొక్క బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ చేయబడిందో లేదో నిర్ధారించుకోవాలని తెలిపారు. వీలైనంతవరకు వ్యక్తిగత బ్యాంకు ఖాతా ఉండేలా చూసుకోవాలిఅన్ని వివరాలను జాగ్రత్తగా అప్లోడ్ చేయాలి లేనిచో బ్యాంకు ఖాతాలో డబ్బు జమ అవ్వదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖఅదనపు సంచాలకులు నాగేశ్వరరావు, జిల్లా జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, కోనసీమ జిల్లా సైన్స్ అధికారి జి.వి.ఎస్ సుబ్రహ్మణ్యం, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు చింత నారాయణ మూర్తి, యు.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ముంపు గ్రామాలకు ప్రభుత్వ సాయం..



అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ బుధవారం అమలాపురం నియోజకవర్గం అమలాపురం రూరల్ సాకుర్రు గ్రామంలో వరద ముంపు ప్రాంతాల వారికి ప్రభుత్వం నుండి ఒక కేజీ ఉల్లి గడ్డలు ఒక కేజీ బంగాళాదుంపలు 25 కేజీల బియ్యం పంపిని చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ గుత్తుల చిరంజీవి మాజీ సర్పంచ్ చోల్లంగి సాయిబాబా బూత్ అధ్యక్షులు ముత్తాబత్తుల రమణ గ్రామ కమిటీ అధ్యక్షులు బండారు వెంకన్న గ్రామ కమిటీ సెక్రటరీ పొలమూరి వెంకటేశ్వరరావు వార్డ్ మెంబర్ పొలమూరి నాగేశ్వరరావు గిడ్డి సుధాకర్ బూల శ్రీను పొలమూరి సత్యనారాయణ పంచాయతీ వి . అర్.ఓ.పాల్గొన్నారు.

## కాకినాడ జీజీహెచ్ న్యూరాలజీ విభాగంలో "సూపర్ రిఫ్రాక్టరీ ఎపిలెప్సీ"అరుదైన వైద్యం.


కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్ అంతర్వేది బుట్టాయిగూడెంకు చెందిన ఒక రోగి జ్వరం బారిన పడి ఫిట్స్ రావడంతో రాజమండ్రి కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స అందివగా అక్కడ ఫిట్స్ తగ్గకపోవడంతో వెంటిలేటర్ అమర్చి లక్షలు వరకు ఖర్చు పెట్టి వైద్యం అందించిన ఫలితం లేకపోవడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డా. లావణ్య కుమారి పర్యవేక్షణలో, న్యూరాలజీ విభాగంలో చేర్చి న్యూరాలజీ అసోసియేట్, ఇంచార్జ్ హెచ్ఓడీ డా. ఎస్.ఎమ్. షరీఫ్, డా.రవి తేజ బృందం సిబ్బంది జబ్బు నిర్ధారించి పోస్ట్ వైరల్ సూపర్ రిఫ్రాక్టరీ స్టేటస్ ఎపిలెప్టికస్ గా గుర్తుంచి ఖరీదైన ఐ వి ఐ జి వైద్యం కావడంతో ప్రభుత్వ ఆరోగ్య శ్రీ సహకారంతో వైద్యం అందించడం జరిగింది, రోగి ఒక వారంలో వెంటిలేటర్ నుండి చక్కగా కోలుకొని డిశ్చార్జ్ అయ్యింది. రోగి తల్లిదండ్రులు సూపరింటెండెంట్ న్యూరాలజీ విభాగం వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు



# అమలాపురం పట్టణంలో అన్న క్యాంటీన్ కు శంకుస్థాపన..

### ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందం రావు

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ బుధవారం అమలాపురం పట్టణంలో అన్న క్యాంటీన్ శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందం రావు బిజెపి జనసేన టిడిపి ఈ రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజలకు అందే విధంగా భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వల్లే సాధ్యమని ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావుని ఘనంగా సన్మానించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు అలాగే ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు కార్మిక సెల్ స్టేట్ కన్వీనర్ ఆకుల వీరబాబు అమలాపురం అసెంబ్లీ కోకన్వీనర్ అడపా శ్రీను మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చిలకమర్రి కస్తూరి బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి



బొంతు శివాజీ జంపన బుచ్చిరాజు సుంకర సాయి బాచ్చు ప్రభాకర్ దేగల వెంకటరమణ కొండ రాంబాబు పేరా బత్తుల సుబ్బారావు కట్ట నారాయణమూర్తి కాళ్ళకూరి గోపి కృష్ణ రేకాడి వర్మ గుత్తుల పుల్లయ్య శెట్టి అల్లు అజయ్ బి పరమేశ్వరరావు బండి శ్రీనివాస్ చిలకమర్రి సాగర్ దొంగ భవాని అరిగిల తేజ వెంకటేష్ పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా వేగుళ్ళమ్మ అమ్మ వారి జాతర



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం మిర్తిపాడు గ్రామంలో అంగరంగ వైభవంగా వేగుల్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవం జరిగింది. ఈ మహోత్సవ కార్యక్రమానికి రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సారె, చీర అందజేసారు.అనంతరం అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గైట్ డిగ్రీ కళాశాలలో సమగ్ర ఫోరెన్సిక్ పై శిక్షణ



రాజానగరం,విశ్వం వాయిస్ న్యూస్:గైట్ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ విద్యార్థుల కోసం సమగ్ర ఫోరెన్సిక్ బాలిస్టిక్స్ శిక్షణ సమావేశాన్ని బుధవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు.ఎన్ సి సి 18 ఆంధ్ర బెటాలియన్ కు చెందిన ఎన్ సి సి అధికారులు ఆర్మీ అధికారులు ఈ శిక్షణ ను నిర్వహించారు .తుపాకీల భాగాలు మరియు వాటి పనితీరుపై వివరించారు. ప్రత్యేకంగా 0.22 రైఫిల్ మరియు సెల్ఫ్ లోడింగ్ రైఫిల్ (ఎస్ ఎల్ ఆర్) ఆయుధాల సాంకేతిక అంశాలు మరియు కార్యాచరణ విధానాలను అధికారులు వివరించారు. తుపాకీ ల మెకానిక్ గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో అమూల్యమైన అభ్యాసన అనుభవాన్ని అందించింది. కార్యక్రమంలో గైట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వల్లి మాధవి, కళాశాల లెక్చరర్లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# వరద ప్రభావంతో నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### రైతులకు వెంటనే ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా డిమాండ్



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా రాజనగరం నియోజకవర్గంలోఅకాల వర్షాలతో నష్టాలను చవి చూచిన రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు రాజానగరం మాజీ శాసన సభ్యులు జక్కంపూడి రాజా ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు.బుధవారం నాడు తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం బొబ్బిలంక గ్రామంలో రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా బలహీన పడిన ఏటిగట్టులను, బొబ్బిలంక గ్రామ పరిధిలోని నీట మునిగిన పంట పొలాలను సంబంధించిన రైతుల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజానగరం నియోజవర్గం పరిధిలోని సీతానగరం కోరుకొండ మండలాల్లో వేలాది ఎకరాలు నీటి మునిగాయని పేర్కొన్నారు. రైతులు సాగుచేసే సమయంలో వరద నీరు చేరడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులను వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రకృతి వైపరీత్యాలు లేకపోతే వర్షాలు పడక పంట ఎండిపోతుందని నానుడి రాష్ట్రంలోనే రైతాంగంలో ఉందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇదే పరిస్థితి నెలకొందన్నారు. 50 ఏళ్ల క్రితం ఇలాంటి వరదలు వచ్చాయని రైతాంగం చెబుతున్నారని, గోదావరి వరద నీటిమట్టం పెరగడంతో బొబ్బిలంక సుయిజ్ కాలువ గేట్లుమూసుకుపోవడంతో ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు ఎక్కువగా రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు.రూ.91 కోట్లు వ్యయంతో బొబ్బిలంక ప్రాంతం వద్ద రివర్స్ పంపింగ్ స్కీము ఏర్పాటుకు సంబంధించి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో మంజూరు అయిందనిఅందుకు సంబంధించిన టెక్నికల్ శాంక్షన్స్ అలాగే ఈ స్కీమ్ సంబంధించి టెండర్లు కూడా పిలిచామని ఈ స్కిమ్ కు సంబంధించి పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. గోదావరి పరివాహక ప్రాంతం దాదాపు సీతానగరం మండలం లో 24 కిలోమీటర్లు వరకు ఏటిగట్టు ప్రాంతం ఉందని తొరిగడ్డ కాలవలో నీరు తోడి గోదావరిలో కలపడం వలన వరదలునివారించవచ్చునని పేర్కొన్నారు. ఏటిగట్టును ఆనుకొని ఎర్త్ బాండ్స్ బలహీనంగా ఉన్నాయని వీటిని మరమ్మతులు చేసేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రూ 24 కోట్లు అంచనా వ్యయంతో డిజాస్టర్ మేనేజ్మెంట్ నుండి నిధులు మంజూరు చేయమని కోరడం జరిగిందని వెంటనే వాటికి సంబంధించిన పనులు ప్రారంభించాలని కోరారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ఏ కాలంలో నష్టపోయిన రైతులకు ఆ కాలంలోనే నష్టపరిహారం అందించడం జరిగిందని నేడు ఆ పరిస్థితి పూర్తి భిన్నంగాఉంటున్నారు.వరదల వల్ల పంట నష్టపోయిన రైతులకు వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీతానగరం మండల కన్వీనర్ గంటా శ్రీను, కరుటూరి హరిబాబు ఎంపీపీ గుర్రాల జోత్స్న,సుజీరాజు,కలవ కృష్ణమూర్తి,కంటే వినయ్ తేజ, కొండపల్లి దుర్గారావు, చాటమర్తి దుర్గారావు,బొబ్బిలంక నాయకులు మలిన చౌదరి, మొగలపు శ్రీనివాస్, పోలిన సత్య నారాయణ,షేక్ బాషా,సర్పంచ్ మేలిమి రామచంద్రం, ఉప సర్పంచ్ వీరబాబు, ఎంపీటీసీ గోల్తీ చిన్ని, సురేష్ రాజు,మూడు మండలానికి సంబంధించిన నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సంజయ్ పుట్టినరోజు వేడుకల్లో ఫ్రెండ్స్ ఆద్వర్యంలో అన్నసంతర్పణ

రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్: స్థానిక ఐదు బళ్ళ మార్కెట్ ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర గన్నవరపు సంజయ్ జన్మదినం సందర్భంగా సంజయ్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అనంతరం వృద్ధులకు, వికలాంగులకు ఫ్రూట్స్, స్వీట్స్ అన్న సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఫ్రెండ్స్ మాట్లాడుతూ సంజయ్ అన్న జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని, అందులో భాగంగా ఐదు బళ్ళు మార్కెట్ వద్ద వృద్ధులకు పలు సేవాకార్యక్రమాలు వృద్ధులకు చీరలు పంపిణీ చేశాము.సంజయ్ అన్న మా అందరికీ అధర్శనీయులు ఎందుకు కంటే ఆపద అంటే ఆదుకునే వ్యక్తి మంచి మనిషి, ఆయనకు దేవుడు మంచి ఆరోగ్యం ప్రసాదించి, అష్టైశ్వర్యాలతో కలిగి ఆయుష్ ను ఇవ్వాలి అని,ప్రతి సంవత్సరం జన్మదినం పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జి ఫణి బాబు,బి



అను,జి ప్రసాద్,పి రాజు,ఎస్ శేఖర్,సాయిరాం, పాలతిత్తు సాయి, చత్రపతి, ప్రేమ్ కుమార్ (పట్టు), వెంకట్రావు ,జీరో పండు, తేజ్, జి రమణ, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలిసిన నర్సిపల్లి హారిక

**- మహిళలు, యువతులపై అరాచకాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నర్సిపల్లి హారిక మర్యాదపూర్వకంగా కలిశారు. అమరా వతిలో లోకేష్ ను కలిసిన హారిక.. ఆయనకు శుభాకాం క్షలు తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులపై జరిగిన దాడులు, అరాచకాలను లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాబట్టి మహిళలు,యువతుల రక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలని..చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. దీనిపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించి. .ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించే దిశగా ప్రణాళిక బద్ధంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.



# రుణాల మంజూరు విషయంలో వీఓఏల చేతివాటం

### నేటి ప్రభుత్వం స్పందించాలని కోరుతున్న డ్వాక్రా మహిళలు




సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ :తూర్పుగోదావరి జిల్లాసీతానగరం మండలములోని గ్రామీణ ప్రాంతాల్లో ఉండే స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాల మంజూరు విషయంలో వివో ఏ లు చేతివాటం ప్రదర్శిస్తున్నారని,మంజూరైన రుణానికి అనుగుణంగా ఆయా స్వయం సహాయక సంఘాల మహిళల నుంచి లక్షకు ఐదువందల నుండి వేయి రూపాయలు చొప్పున కమీషన్లు గుంజుతున్నారని అధికారులకు తెలిసినా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారన్నఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయి. మహిళలు ఆర్థికంగా సాధికారత సాధించడమే లక్ష్యంగా కొన్నేళ్ల క్రితం ఏర్పాటుచేసిన స్వయం సహాయక సంఘాల ఉద్దేశం నీరుగారి పోతోంది . వీఓఏల అతి జోక్యానికి తోడు గత ప్రభుత్వం రాజకీయ మకిలి అంటుకోవడంతో ఇవి కూడా దారి తప్పుతున్న సందర్భం ఏర్పడింది. ముఖ్యంగా బ్యాంకు రుణాల విషయంలో విఓఏల పెత్తనం మితిమీరడంతో అర్హులైన వారికి కొన్ని సంఘాలకు రుణాలు అందకుండాపోతున్నాయని పలువురు అంటున్నారు. ఆయా బ్యాంకుల లింకేజీ రుణం మంజూరు విషయంలో పెద్దఎత్తున వసూళ్ళకు పాల్పడుతున్న ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున వినిపిస్తున్నాయి. రుణం ఇవ్వడానికి నిరాకరించి పలు గ్రూపులపై వివిధ రూపాల్లో ఒత్తిడి తెచ్చి విఓఏలు తమ పబ్బం గడుపుకుంటున్నారు. ఇప్పటికైనా గ్రామాల్లో పనిచేసే వీఓఎల ఆగడాలపై దృష్టి సారించాలని మహిళా సంఘాలు ఏళ్ల తరబడి అభ్యర్థిస్తున్నాయి. పేదరిక నిర్మూలనతో పాటు మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే సదుద్దేశంతో కొన్ని సంవత్సరాల క్రితం స్వయం సహాయక సంఘాలకు అప్పటి టిడీపీ ప్రభుత్వం అంకురార్పణ చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఆ సంఘాలకు రుణాలు ఇప్పించే బృహత్తర బాధ్యతను ప్రభుత్వం డీఆర్ డీఏకు అప్పగించింది. తొలుత పదివేల రూపాయల నుంచి నలభైవేల వరకు రుణాలను ఇవ్వగా రిజర్వు బ్యాంకు ఆదేశాల మేరకు ఎలాంటి సెక్యూరిటీ లేకుండా ఇరవై లక్షల రూపాయల వరకు సంఘాలకు రుణం మంజూరవుతోంది. ఇటీవల కాలంలో నూతన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సగం వరకు బాకీ చెల్లించిన వారికి ప్రతి మహిళకు లక్ష రూపాయలు ఇవ్వాలని నేటి ప్రభుత్వం బ్యాంకులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇదే అదునుగా విఓఏలకు బాగానే ఊరట లభించింది అనడంలో ఎటువంటి సందేహం లేదని ప్రజలు అంటున్నారు. అవగాహన లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఈ సంఘాల్లో ఉండే మహిళలు ఎక్కువశాతం మందినిరక్షరాసులవ్వడమో లేక ఆర్థిక లావాదేవీలపై అవగాహన లేనివారో కావడమో అవడంతో వారికి సహాయకారిగా ఉండడానికి అప్పటి ప్రభుత్వం కొన్ని సంఘాలను ఐక్యత చేసి వాటికి ఒక (వీవోఏ)విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్)ని నియమించింది. పల్లె, పట్టణాల బ్యాంకుల రుణాల మంజూరు పర్యవేక్షణ బాధ్యతలను వారికి అప్పగించింది. వారికి 8000/- రూపాయల గౌరవ వేతనాన్ని కూడా ప్రభుత్వం అందిస్తోంది. ఆర్థికలావాదేవీలు సవ్యంగాఉంటే అదనంగా మరికొంత జీతం వారు పొందేలా కూడా ఆదేశాలు ఉన్నట్లుగా పలువురు అధికారులు తెలియజేస్తున్నారు. నియామకాలే వరంగాఆరంభంలో సవ్యంగానే పనిచేసిన వీఓఎలు రానురాను అడ్డదారులు తొక్కుతున్నారు. సంఘాల అవగాహన లేమిని ఆసరాగా తీసుకుని వారిపై పెత్తనానికి అలవాటు పడ్డారు. ముఖ్యంగా రుణాల మంజూరుతో పాటు ప్రభుత్వం అందించేవివిధ సంక్షేమ పథకాల్లో కూడా వీరి పాత్ర కీలకంగా మారడంతో ప్రతి పనికి ఒక రేటును ఏర్పాటు చేసుకుని ఆ మొత్తాన్ని ముట్టచెబితేనే పని చేస్తామనే విధంగా వారి పనితీరు ఉందనడంలో ఎటువంటి సందేహం లేదు. నేటి విఓఏలపై గత ప్రభుత్వ రాజకీయ నాయకుల ప్రభావం కూడా పడడంతో ఆ పార్టీ కనుసన్నల్లో పనిచేస్తూ వారుచెప్పిన వారికే రుణాలు,పదకాలను అందిస్తూ అర్హులైన కొంత మందికి మొండిచేయి చూపిస్తున్నారన్న ఆరోపణలువినిపిస్తున్నాయి. సంఘాల పరపతిని బట్టి బ్యాంకులు 5 లక్షల రూపాయల నుంచి రూ.20 లక్షల వరకు రుణం మంజూరు చేస్తుంటాయి. వీటి మంజూరులోవీఓఏలదే కీలక పాత్ర. ఒక్కో వీవోఏ పరిధిలో ప్రతి ఏడాది సగటున దాదాపు 18 నుండి 35 సంఘాల వరకు రుణం తీసుకుంటుంటే అనధికారికంగా దాదాపు వేల రూపాయలు వసూళ్లుచేస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. మండలంలో గతంలో కూడా పలువురు మహిళా సంఘాల పేరుతో కొందరు వివోఏలు తమ సొంత ఖర్చులకు వాడిన సందర్భాలు లేకపోలేదు. ఆ ఫిర్యాదు వచ్చినప్పుడు కంటితుడుపు చర్యలు తప్పితే క్షేత్రస్థాయిలో వీరి మీద నిఘా కొరవడడంతో వారు ఆడిందే ఆటగా పాడిందే పాటగా చలామణి అయిపోతుంది. గ్రూపుల నుంచి వివరాలు సేకరిస్తే వీరి వసూళ్ల చిట్టా బహిర్గతం అయ్యే అవకాశాలు ఉన్నాయి. కొంతమంది విఓఏలైతే ఏకంగా తాము పెద్ద తలకాయలకు ముట్ట చెప్పాలనే నెపంతో వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలున్నాయి. పారదర్శకత అంటూనే గత ప్రభుత్వ కొందరు నాయకులు స్వయం సహాయక సంఘాల పనితీరు వారి రుణాల మంజూరు విషయంలో అంతా సవ్యంగానే జరుగుతుందంటూ వారికి నచ్చినట్లు మండల అధికారులను తమ చెప్పు చేతల్లో పెట్టుకున్న విషయం అందరికీ తెలిసిందే. నూతన కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో గత ప్రభుత్వంలో పని చేసిన కొందరు ప్రస్తుత ప్రభుత్వంలో చేరి చోటామోటా నాయకుల తీరు అలానే ఉంటుందేమోనని మహిళా సంఘాలు భయపడుతున్నాయి. ఈ సంఘాలపై అజమాయిషీ చెయ్యటం రుణాల దగ్గరనుంచి పథకాల వరకు తమ ఆశీస్సులు ఉంటేనే అన్న చందంగా వ్యవహరించడంతో మొత్తం వ్యవస్తే గాడి తప్పుతుందేమో అన్న ప్రశ్న ప్రశ్నగానే మిగిలింది. సంఘాల ఆర్థిక లావాదేవీలతో పాటు ప్రతి ప్రక్రియలోనూ పారదర్శకత ఉంటేనే మహిళలుమరింత ఆర్థిక సాధికారత సాధించి వాటి ఉద్దేశం నెరవేరుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ అధికారులను మార్చినట్లుగా ఆయా మండలాలకు సంబంధించి విఓఏ లను మార్చాలని మహిళా సంఘాలు కోరుతున్నాయి. కొందరు వివోఏ లు ఏళ్ల తరబడి విధులు నిర్వహించడంతో మండలాధికారిగా ఉన్న ఏపీఎంలను సైతం లెక్కచేయని సందర్భాలు ఎదురవుతున్నాయి. అధికారుల పేర్లు చెబుతూ వివోఏలు తమ ఆస్తులను కూడబెట్టుకుంటున్నారనే ఆరోపణలు డ్వాక్రా సంఘాల మహిళల నుండి వినిపిస్తున్నాయి. ఇదేమి అన్యాయమని అడిగితే కక్ష సాధింపు చర్యగా తరువాత రుణాలు మంజూరు చేయడంలో నిరాకరిస్తు న్నారని మహిళలు ఆవేదన చెందుతున్నారు. నేటి కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి డిగ్రీ చదువుకున్న వారికి ఈ విఓఏ ల బాధ్యతను అప్పగిస్తే మంచి జరుగుతుందని పలువురు అంటున్నారు. డిగ్రీ చదువుకున్న వారికి నిరుద్యోగ భృతి పెట్టినట్లుగా ఉంటుందని కూడా మేధావులు తెలియజేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని మండలాల్లో విఓఏ విధుల నిర్వహణ లేని గ్రామంలో వివోఏలు ఉన్నట్లుగా అధికారులు చూపిస్తూ..విఓఏ ల దందాలను ప్రశ్నించిన విలేకరులకు విఓఏ ల కుటుంబ సభ్యుల నుంచి పలు బెదిరింపులు తప్పడం లేదు. వీటన్నిటిని నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఏరకంగా మండలంలో వీఓఏల చేతివాటానికి అడ్డుకట్ట వేస్తుందో వేచి చూడాల్సిందే మరి.

## మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత

అమలాపురం ( విశ్వం వాయిస్ న్యూస్ ) జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, రాజమ హేంద్రవరం వారి సూచనల మేరకు లీగల్ లిటరసీ క్యాంప్ లో నిర్వహణలో భాగంగా ఆగస్టు మూడో తేదీ శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు స్థానిక ఆదిత్య జూని యర్ కాలేజ్ లో లిటరసి క్యాంప్ నిర్వహించనున్నట్లు రెండవ అదనపు జిల్లా న్యాయ మూర్తి, మండల్ లీగల్ సర్వీసెస్ అధారిటీ చైర్మన్ వి నరేష్ బుధ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ క్యాంపును మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు మాదక ద్రవ్యాల నిర్మూలన, బాధితులకు చట్టపరమైన సేవలు అనే అంశంపై నిర్వహించడం జరుగు తుందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## బత్తుల ప్రజాదర్బార్‌కు వెల్లువెత్తిన ప్రజలు.

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: రాజానగరం నియోజకవర్గంలో ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజా దర్బార్ లో సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరిస్తామని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. బుధవారం కోరుకొండ ఎంపీడీవో కార్యాలయం నిర్వహించిన ప్రజాదర్బార్ కు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున విచ్చేసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ వచ్చిన వినతులలో పింఛన్లు, రోడ్లు డ్రైన్లు ఆధార్ కార్డులు ఇటీవల వరదల్లో నష్టపోయిన బాధితులు ఎక్కువగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వం ఆవ భూములలో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని దానిపై త్వరలో సిఐడి ఎంక్వయిరీ జరుగుతుందన్నారు. ఇటీవల వరదల్లో నష్టపోయిన బాధితులకు మూడు వేల రూపాయల నగదు, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. తాను స్వీకరించిన ఫిర్యాదులు



సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయబద్ధంగా పరిష్కారానికి కృషిచేసి, బాధితులకు భరోసాగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హేమ సుందర్ రావు, ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా, కార్మిక సమస్యలు పరిష్కరించాలని మంత్రి దుర్గేష్ ను కలిసిన సిపిఎం నాయకులు



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:జిల్లాలోని వివిధ ప్రజా, కార్మిక సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సినిమాటోగ్రఫీ, సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ ను కలిసిన సిపిఎం బృందం కోరారు. బుదవారం ఉదయం స్థానిక నిడదవోలు మంత్రి క్యాంపు కార్యాలయంలో సిపిఎం బృందం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.కోరిన సమస్యల పై మంత్రి దుర్గేష్ స్పందిస్తూ నూతన ప్రభుత్వం ఏర్పడింది ప్రతి సమస్యలను ఒకొక్కటిగా పరిస్కారం దిశగా కృషి చేస్తామని అన్నారు. కార్మిక సమస్యలను మంత్రి వర్గ సమావేశంలో చర్చిస్తామని తెలిపారు.



## చైత్ర ఆచార్ పూల్‌సైడ్ స్నాప్

విజయంపై మిస్సవలేని రైడింగ్ చైత్ర ఇప్పుడు తన అభిమానులతో తన ఉత్సాహాన్ని మరియు నిరీక్షణను పంచుకుంటూ మరో చిత్రానికి ఆసక్తిగా సిద్ధమవుతోంది. మునుపటి తదుపరి చైత్ర జె ఆచార్ కన్నడ చలనచిత్ర పరిశ్రమలో చెప్పుకోదగ్గ వ్యక్తి, ఆమె బహుముఖ నటనా నైపుణ్యంతో వేగంగా ప్రాముఖ్యతను సంతరించుకుంది. త్వరలో థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉన్న మూడు కంటే ఎక్కువ చిత్రాలకు సంతకం చేసిన ఆమె ఈ సంవత్సరం అద్భుతమైన ప్రయాణంలో ఉంది. ఈ సంవత్సరం ప్రారంభంలో, ఆమె సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ "బ్లింక్"లో నటించింది, ఇది విమర్శకులు మరియు ప్రేక్షకుల నుండి సానుకూల అభిప్రాయాన్ని పొందింది. ఆ విజయంపై సవారీ చేస్తున్న చైత్ర ఇప్పుడు తన ఉత్సాహాన్ని, నిరీక్షణను అభిమానులతో పంచుకుంటూ మరో చిత్రానికి సిద్ధమవుతోంది. ప్రతిభకు నిజమైన పవర్‌హౌస్, చైత్ర ఆచార్ ప్రేక్షకులపై గణనీయమైన ముద్ర వేసింది. ఆమె ప్రస్తుతం రాజు మురుగన్ యొక్క రాబోయే చిత్రం కోసం చిత్రీకరిస్తోంది మరియు సిద్ధార్థ్ యొక్క 40 వ చిత్రంతో తమిళ చిత్రసీమలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. శ్రీ గణేష్ దర్శకత్వం వహించారు మరియు శాంతి టాకీస్ నిర్మించారు, ఈ చిత్రంలో ప్రముఖ నటులు శరత్ కుమార్ మరియు దేవయాని వంటి మంచి తారాగణం ఉంది.

సినీ వాయిస్ CINEMA

## గోపిచంద్‌తో మల్టీస్టారర్?



సినిమా చూపిస్త మామా, నేను లోకల్, హలో గురు ప్రేమకోసమే రా, ధమాకా సినిమాలతో వరుస కమర్షియల్ సక్సెస్ లు అందుకున్న దర్శకుడు త్రినాథ్ రావు నక్కిన. టాలీవుడ్ లో కమర్షియల్ ఎంటర్టైన్మెంట్ చిత్రాలకు ఆయన కేరాఫ్ అడ్రస్ గా ఉన్నారు. రైటర్ ప్రసన్నకుమార్, త్రినాథ్ రావు నక్కిన కాంబినేషన్ ప్రస్తుతం టాలీవుడ్ లో మోస్ట్ సక్సెస్ ఫుల్ గా నడుస్తోంది. ప్రస్తుతం ఈ దర్శకుడు సందీప్ కిషన్ హీరోగా ఓ సినిమా చేస్తున్నారు. ఈ చిత్రానికి కూడా ప్రసన్నకుమార్ కథ అందించడం విశేషం. ఈ మూవీ షూటింగ్ దశలో ఉన్నట్లు తెలుస్తోంది. స్టార్ హీరోలు అందరూ కూడా ప్రస్తుతం పాన్ ఇండియా కథలపైన దృష్టిపెట్టారు. మేగ్జిమమ్ రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు వారు అవైడ్ చేశారని చెప్పొచ్చు. ఈ నేపథ్యంలో త్రినాథ్ రావు నక్కిన టైర్ 2, హీరోల పైన ఫోకస్ చేశారు. అలాగే ఓ మల్టీస్టారర్ కథపై కూడా చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ దర్శకుడు మ్యాచో స్టార్ గోపీచంద్ కి రీసెంట్ గా కథ చెప్పి ఒకే చేయించుకున్నారంట. అందులో మరో హీరో కూడా నటిస్తారని ఒక గాసిప్ వైరల్ అవుతోంది. ప్రసన్నకుమార్ నేతృత్వంలో పూర్తి స్థాయిలో కథ సిద్ధమవుతున్నట్లు సమాచారం. నిర్మాతలైన భగవాన్, పుల్లారావు త్రినాథ్ రావు నక్కినకి గతంలో అడ్వాన్స్ ఇచ్చారంట. గోపీచంద్ డేట్స్ కూడా వారి దగ్గర ఉన్నాయంట. ముందుగా గోపిచంద్ ను లాక్ చేసుకున్న దర్శక నిర్మాతలు మరో హీరో పాత్ర కోసం సెర్చ్ స్టార్ట్ చేసినట్లు తెలుస్తోంది. మంచి యాక్షన్ ఎలిమెంట్స్ తో పాటు ఎంటర్టైనర్ గా కథను రెడీ చేస్తున్నట్లు టాక్.

## మతిపోగొడుతున్న రెబా మోనిక



సామజవరగమన బ్యూటీ.. ఎంత అందంగా ఉందో.. లెక్కల మాస్టర్ సుకుమార్ శిష్యుడు అయిన హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వం వహిస్తున్న ఆ మూవీ షూటింగ్ ఇప్పటికే చివరి దశలో ఉంది.

గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చి.. కడుపుబ్బా నవ్వించి సూపర్ హిట్ అయిన సామజవరగమన మూవీ హీరోయిన్ గుర్తుందా? అదేనండీ రెబా మోనిక జాన్. ఆ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ముద్దుగుమ్మ.. తన అందం, అభినయంతో అలరించింది. తెలుగులో స్పెషల్ ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకుంది. ఇప్పుడు ఇక్కడ వరుస అవకాశాలు అందుకుంటోంది అమ్మడు. ప్రస్తుతం సామజవరగమన హీరో శ్రీవిష్ణుతో మరో సినిమా కూడా చేస్తోంది. లెక్కల మాస్టర్ సుకుమార్ శిష్యుడు అయిన హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వం వహిస్తున్న ఆ మూవీ షూటింగ్ ఇప్పటికే చివరి దశలో ఉంది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో పాటు మరో రెండు తెలుగు చిత్రాల్లో కూడా నటిస్తోంది రెబా మోనికా జాన్. బెంగళూరులోని మలయాళ ఫ్యామిలీకి చెందిన బ్యూటీ.. క్రైస్ట్ యూనివర్సిటీ నుంచి కెమిస్ట్రీలో మాస్టర్స్ డిగ్రీ పట్టా పొందింది. ఆ తర్వాత మోడల్ గా కొంత కాలం రానించింది. పలు బ్రాండ్లను ప్రమోట్ చేస్తూ పాపులర్ అయింది. అయితే సినిమాల్లోకి వచ్చే ముందు ధాత్రి హెయిర్ ఆయిల్ వంటి పలు యాడ్స్ లో నటించింది. 2016లో జాకోబింటె స్వర్గరాజ్యం మలయాళం ఫ్యామిలీ డ్రామా మూవీతో సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. ఆ తర్వాత కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. రత్నన్ ప్రపంచం చిత్రంతో కన్నడలో తన లక్ ను టెస్ట్ చేసుకుంది. అలా తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో వరుస సినిమాల్లో నటిస్తోంది. ఇప్పుడు తెలుగులో కూడా మెల్లగా బిజీ అవుతోంది రెబా మోనిక జాన్. అయితే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటోంది రెబా. ఎప్పటికప్పుడు తన ఫ్యాన్స్ అండ్ ఫాలోవర్స్ కోసం పిక్స్ షేర్ చేస్తుంటోంది. వెకేషన్స్ కు వెళ్తూ అక్కడి పిక్స్ ను పోస్ట్ చేస్తుంటోంది. పొట్టి బట్టలతో పాటు చీరల్లో అందాలు ఆరబోస్తుంటోంది.

క్రీడా వాయిస్

## ఐదో రోజు భారత షెడ్యూల్ ఇదే !




పారిస్ ఒలింపిక్స్‌లో ఐదో రోజు భారత అథ్లెట్లు బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, షూటింగ్, బాక్సింగ్, ఆర్చరీ పోటీల్లో పాల్గొంటున్నారు.

ఇవాల్టి భారత షెడ్యూల్..

షూటింగ్– ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్, స్వప్నిల్ కుసాలే (పురుషుల 50 మీటర్ల రైఫిల్ విభాగం)– మధ్యాహ్నం 12:30 గంటలకు

శ్రేయసి సింగ్, రాజేశ్వరి కుమారి (మహిళల ట్రాప్ క్వాలిఫికేషన్ పోటీ)– 12:30 గంటలకు

బ్యాడ్మింటన్ : పీవీ సింధు క్రిస్టిన్ కుబా (ఎస్టోనియా)– మహిళల సింగిల్స్ గ్రూప్ స్టేజీ మ్యాచ్– 12:50 గంటలకు

రోయింగ్ : బల్‌రాజ్ పన్వర్ (పురుషుల సింగిల్స్ స్కల్స్ సెమీఫైనల్స్)– 1:24 గంటలకు

బ్యాడ్మింటన్: లక్ష్య సేన్ జోనాథన్ క్రిస్టీ (ఇండొనేషియా)– పురుషుల సింగిల్స్ గ్రూప్ స్టేజీ మ్యాచ్– 1:40 గంటలకు

ఈక్వెస్ట్రియన్: అనూశ్ అగర్వల్లా (డ్రస్సేజ్ ఇండివిడ్యుయల్ గ్రాండ్ ప్రీ)– 1:58 గంటలకు

టేబుల్ టెన్నిస్ : ఆకుల శ్రీజ వర్సెస్ జియాన్ జెంగ్ (సింగపూర్)– (మహిళల సింగిల్స్ రౌండ్ ఆఫ్ 32)– 2:30 గంటలకు

బాక్సింగ్ : లవ్లీనా బోర్గోహెయిన్ సున్నివ హొఫ్స్టడ్ (నార్వే)– మహిళల 75 కేజీల రౌండ్ ఆఫ్ 16)– 3:50 గంటలకు

ఆర్చరీ: దీపికా కుమారి రీనా పర్నత్ (ఎస్టోనియా)– (మహిళల ఇండివిడ్యుయల్ 1/32 ఎలిమినేషన్ రౌండ్)– 3:56 గంటలకు

టేబుల్ టెన్నిస్ : మనిక బత్రా (రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్)– 8:30 గంటలకు

ఆర్చరీ : తరుణ్‌దీప్ రారు వర్సెస్ టామ్ హాల్ (గ్రేట్ బ్రిటన్)– (పురుషుల ఇండివిడ్యుయల్ 1/32 ఎలిమినేషన్ రౌండ్)– 9:28 గంటలకు

బ్యాడ్మింటన్ : హెచ్ ఎస్ ప్రణయ్ డక్ ఫాట్ లీ (వియత్నం)– (పురుషుల సింగిల్స్ (గ్రూప్ స్టేజీ మ్యాచ్)– రాత్రి 11 గంటలకు

బాక్సింగ్ : నిషంత్ దేవ్ జోస్ గాబ్రియల్ రోడ్రిగెజ్ టెనోరియో (ఈక్వెడార్)– (పురుషుల 71 కేజీల రౌండ్ ఆఫ్ 16 పోటీ)– రాత్రి 12:34 గంటలకు

## ప్రీ క్వార్టర్స్‌కు సింధు, లక్ష్య సేన్




పారిస్ ఒలింపిక్స్‌లో భాగంగా గ్రూప్ స్టేజ్లో నిర్వహించిన మహిళల, పురుషుల సింగిల్స్ బ్యాడ్మింటన్ పోటీల్లో పీవీ సింధు, లక్ష్యసేన్ సత్తా చాటారు. బుధవారం జరిగిన మ్యాచ్‌లో వీరు గెలిచి ప్రీ–క్వార్టర్‌ఫైనల్‌లోకి ప్రవేశించారు. సింధు ఎస్తోనియా దేశానికి చెందిన క్రిస్టినా కుబాపై ఆమె.. 21–5, 21–10 తేడాతో గెలుపొందారు. దీంతో సింధు ప్రీ క్వార్టర్స్‌కు అర్హత సాధించింది. లక్ష్య సేన్ 21–18, 21–12తో ఇండోనేషియాకు చెందిన జొనాటన్ క్రిస్టీని ఓడించి ప్రీ–క్వార్టర్‌ఫైనల్‌లోకి ప్రవేశించాడు.

## పతకాలకు చేరువలో లౌవ్లీనా, స్వప్నిల్




పారిస్ ఒలింపిక్స్‌లో ఐదోరోజు భారత్‌కు ఒక్క పతకం దక్కకున్నా.. మెరుగైన ఫలితాలు సాధించారు. షూటింగ్‌లో స్వప్నిల్ కుశాలే, మహిళల బాక్సింగ్‌లో లౌవ్లీనా బోర్గోహైన్ పతకాలకు చేరువయ్యారు. 50మీ. రైఫిల్ 3 ఈవెంట్‌లో స్వప్నిల్ ఫైనల్‌కు చేరగా.. బాక్సర్ లౌవ్లీనా బోర్గోహైన్ క్వార్టర్‌ఫైనల్‌కు చేరింది. టేబుల్ టెన్నిస్ మహిళల విభాగంలో శ్రీజ ఆకుల ముందంజ వేయగా.. మనికా బత్రా ఓటమిపాలైంది. ఇక బ్యాడ్మింటన్ విభాగంలో లక్ష్యసేన్ ఏకంగా 3వ ర్యాంక్ ఆటగాడు జనాథన్ క్రిస్టీ(మలేషియా)పై సంచలన విజయం సాధించాడు. అలాగే పివి సింధు కూడా ప్రి క్వార్టర్స్‌కు చేరి పతకంపై ఆశలు రేపింది.

**షూటింగ్ ఫైనల్‌కు స్వప్నిల్ :** 50మీ. రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్‌లో స్వప్నిల్ కుసాలే అదరగొట్టాడు. ఫైనల్‌కు చేరి విశ్వ క్రీడల షూటింగ్‌లో ఫైనల్ చేరిన ఐదో భారత షూటర్‌గా స్వప్నిల్ గుర్తింపు సాధించాడు. బుధవారం జరిగిన పురుషుల పోటీల్లో స్వప్నిల్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. నిలకడైన గురితో నీలింగ్ రౌండ్‌లో 198 పాయింట్లు, ప్రొన్ రౌండ్‌లో 197 పాయింట్లు సాధించి 7వ స్థానంలో నిలిచాడు. దాంతో, ఫైనల్‌కు దూసుకెళ్లి పతకంపై ఆశలు రేపాడు. నేడు ఫైనల్ రౌండ్ జరగనుంది. ఇదే విభాగంలో ఐశ్వర్య ప్రతాప్ సింగ్ నిరాశపరిచింది. 11వ స్థానంలో నిలిచాడు. టాప్–8 షూటర్స్ ఫైనల్లో పతకాలకు పోటీపడనున్న సంగతి తెలిసిందే.

**పతకానికి చేరువలో లౌవ్లీనా :** టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన మహిళా బాక్సర్ లౌవ్లీనా బర్గోహైన్ పారిస్ ఒలింపిక్స్‌లోనూ సత్తా చాటింది. బుధవారం జరిగిన మహిళల 75 కిలోల విభాగం బౌట్‌లో లవ్లీనా నార్వేకు చెందిన సున్నివా హెఫ్‌స్తాద్‌ను చిత్తుగా ఓడించింది. ఏకపక్షంగా సాగిన ఈ పోరులో ఫేవరెట్‌గా బరిలోకి దిగిన లౌవ్లీనా తొలి రౌండ్ నుంచి ప్రత్యర్థిపై విరుచుకుపడింది. ఆమె ధాటికి సున్నివా కోలుకోలేకపోయింది. దాంతో 5–0 పాయింట్లతో లౌవ్లీనాను అంపైర్లు విజేతగా ప్రకటించారు. దీంతో లౌవ్లీనా పతకానికి ఒక్క అడుగు దూరంలో నిలిచింది. క్వార్టర్‌ఫైనల్లో లీ కియాన్ (చైనా)తో తలపడనుంది. సెమీస్ చేరితే లౌవ్లీనాకు పతకం ఖాయం కానుంది. 54కిలోల విభాగం ప్రి క్వార్టర్స్‌లో ప్రీతి పవార్ ఓటమి పాలైంది. కొలంబియా ప్రత్యర్థి యేని మార్సిలా ఏరియస్ చేతిలో 2–3 పాయింట్ల తేడాతో ప్రీతి పరాజయం చవిచూసింది. పాన్ అమెరికా గేమ్స్ చాంపియన్, ప్రపంచ రజత పతక విజేత యేని బలమైన పంచ్‌లు విసిరింది. తొలి రౌండ్‌లో ప్రీతి 1–4 తేడాతో ఓటమి పాలైంది. కానీ ఆ తర్వాత మెరుగ్గా రాణించింది. ఆ తర్వాత కొలంబియా క్రీడాకారిణి పంచ్‌ల నుంచి తప్పించుకున్న ప్రీతి స్వల్ప తేడాతో బాక్సింగ్ మ్యాచ్‌ను చేజార్చుకుంది.

**ప్రి క్వార్టర్స్‌కు లక్ష్యసేన్, సింధు :** బ్యాడ్మింటన్ ఆటగాళ్లు లక్ష్యసేన్, పివి సింధు ప్రి క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకెళ్లారు. బుధవారం జరిగిన గ్రూప్ చివరి లీగ్ మ్యాచ్‌లో.. ప్రపంచ 3వ ర్యాంక్ ప్లేయర్ జనాథన్ క్రిస్టీపై 21–18, 21–12తో విజయం సాధించాడు. తొలి గేమ్‌లో 2–8 తేడాతో వెనుకబడ్డా సేన్.. ఆ తర్వాత అద్భుతంగా పుంజుకొన్నాడు. ప్రత్యర్థికి గట్టి పోటీ ఇచ్చి ఆ గేమ్‌ను కైవసం చేసుకున్నాడు. రెండో గేమ్ స్టార్టింగ్‌లో ఇద్దరి మధ్య నువ్వానేనా అన్నట్లుగా సాగింది. ఇండోనేషియాకు చెందిన జనాథన్ ఆధిక్యం కోసం ప్రయత్నించినా.. సేన్ దూకుడుగా ఆడాడు. ప్రి క్వార్టర్స్‌లో భారత్‌కే చెందిన హెచ్.ఎస్. ప్రణరుతో తలపడే అవకాశముంది. ఇక మహిళల సింగిల్స్‌లో పివి సింధు వరుసగా రెండో విజయాన్ని సొంతం చేసుకుంది. బుధవారం జరిగిన రెండో మ్యాచ్‌లో సింధు 21–5, 21–10తో ఎస్టోనియాకు చెందిన కుబ్బాపై విజయం సాధించింది.

**ప్రి క్వార్టర్స్‌లో ఓడిన మనిక :** టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి మనిక బత్రా ప్రి క్వార్టర్స్‌లో ఓటమిపాలైంది. బుధవారం జరిగిన ప్రి క్వార్టర్స్ పోటీలో మనిక 6–11, 9–11, 14–12, 7–11, 6–11తో జపాన్ క్రీడాకారిణి చేతిలో ఓటమిపాలైంది. అంతకుముందు ఫ్రాన్స్ క్రీడాకారిణి, 18వ సీడ్ ప్రిథికా పవడేపై 4–0తో జయకేతనం ఎగురవేసి ప్రి క్వార్టర్స్‌కు చేరింది. ఇక సింగపూర్‌కు చెందిన జియాన్ జెంగ్‌ను శ్రీజ 4–2తో ఓడించి ప్రి క్వార్టర్స్‌కు చేరింది.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com